# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 439 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శుక్రవారం.15.08.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## ఆత్మనిర్భర భారత్‌కు ఆపరేషన్ సిందూర్ ప్రతీక ద్రౌపతి మరుము



**న్యూఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 14**

న్యూఢిల్లీ ఆగస్టు 14 రక్షణ రంగంలో ఆత్మనిర్భర భారత్‌కు ఆపరేషన్ సిందూర్ ఒక ప్రతీక అని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. శుక్రవారం 79వ భారత స్వాతంత్ర దినోత్సవం. ఈ సందర్భంగా గురువారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతినుద్దేశించి ప్రసంగించారు. ఉగ్రవాద దాడి అనంతరం భారత్ ఐక్యతతో స్పందించిందన్నారు. దేశాన్ని విభజించే శక్తులపై భారత్ ప్రతిస్పందనకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు. దేశ పౌరుల రక్షణ కోసం.. ప్రతీకారం తీర్చుకోవడానికి మనం ఏ మాత్రం వెనుకాడబోమనేందుకు ఇది నిదర్శనమని స్పష్టం చేశారు. భారత్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని ప్రపంచం గుర్తించిందని చెప్పారు. అందుకు ఆపరేషన్ సిందూర్ ద్వారా మనం సరైన మార్గంలోనే వెళ్లామన్నారు. ఇక పెహల్గాం ఉగ్రదాడిని పిరికిపంద చర్య, పూర్తిగా అమానుషమని ఆమె అభివర్ణించారు. గణతంత్ర, స్వాతంత్ర దినోత్సవాలను దేశంలోని ప్రతి ఒక్కరు ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారని చెప్పారు. గత ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం జీడీపీ వృద్ధి రేటుతో భారత్.. ప్రపంచంలోనే ప్రధాన ఆర్థిక వ్యవస్థగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని ముర్ము తెలిపారు. దేశంలో ద్రవ్యోల్బణం సైతం అదుపులో ఉందని పేర్కొన్నారు. దేశ ఆర్థిక రంగంలో మన విజయాలు ప్రత్యక్షంగా కనిపిస్తున్నాయన్నారు. ఎగుమతులు సైతం పెరుగుతున్నాయని పేర్కొన్నారు. అన్ని కీలక సూచికలు మన ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని స్పష్ట పరుస్తున్నాయని తెలిపారు. సుపరిపాలన ద్వారా పెద్ద సంఖ్యలో ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని వివరించారు. దేశంలో ఆదాయ అసమానతలు తగ్గుతున్నాయన్నారు. అలాగే ప్రాంతీయ అసమానతలు కూడా అదృశ్యమవుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. గతంలో దేశంలోని వివిధ రాష్ట్రాలు, పలు ప్రాంతాల పరిస్థితులు.. అవి నేడు ఎలా అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వివరించారు.

## రేవంత్‌కు తీరనున్న కంచగచ్చిబౌలి కష్టాలు!

### కంచగచ్చిబౌలి భూముల విషయంలో సుప్రీంకోర్టు రేవంత్ ప్రభుత్వానికి మంచి ఆఫర్ ఇచ్చింది.



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 14**

పర్యావరణ పరిరక్షణకు మంచి ప్రతిపాదనలతో వస్తే ఆమోదం తెలుపుతామని.. అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని గతంలో చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటామని తెలిపింది. ఆరు వారాలలోపు పూర్తి సమగ్ర పర్యావరణ పరిరక్షణ నివేదికను సమర్పిస్తామని తెలంగాణ ప్రభుత్వం చెప్పింది. కంచగచ్చిబౌలిలో చెరువులు, అడవులు ఉన్నట్లుగా వాటిని ప్రభుత్వం రాత్రికి రాత్రి కూల్చివేస్తున్నట్లుగా , పూడ్చి వేస్తున్నట్లుగా ప్రచారం జరిగింది. అలాంటి సమయంలో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలయింది. సుప్రీంకోర్టు కూడా తీవ్రంగా స్పందించింది. అయితే ఆ స్థలం.. అటవీ శాఖకు చెందినది కాదని పూర్తిగా ప్రైవేటు ల్యాండ్ అనిన్యాయవివాదాల్లో ఉండటం వల్ల నిరుపయోగంగా ఉండటం వల్ల అక్కడ చెట్లు పెరిగాయని ప్రభుత్వం బలంగా చెప్పలేకపోయింది. మరో వైపు బీఆర్ఎస్ పార్టీ అది అటవీ భూమి అని ఆరోపిస్తూ.. ఆందోళనలు చేసింది. హెచ్‌సీయూని ఆనుకుని ఉండటంతో విద్యార్థులు ఉద్యమం చేశారు. అక్కడ జింకలు , పులులు, నెమళ్లు వంటి వన్యప్రాణులు ఉన్నట్లుగా సోషల్ మీడియాలో ఏఐ వీడియోలు వైరల్ చేశారు. ఇది దేశవ్యాప్త సంచలనం అయింది. ఇప్పుడు మెల్లగా సుప్రీంకర్టుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని విషయాలు వివరిస్తోంది. దాంతో నాలుగు వందల ఎకరాల్లో పర్యావరణ పరిరక్షణకు కొంత కేటాయించి.. సమగ్రమైన చర్యలు తీసుకుంటామని చెప్పి.. మిగిలిన చోట్ల ఐటీ కార్యాలయలను నిర్మించేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యే అవకాశం ఉంది. ఈ భూముల విషయంలో నిధుల సమీకరణకు రేవంత్ ప్రభుత్వం ఎన్నో ఆశలు పెట్టుకుంది. కొన్నాళ్లకైనా సమస్యలు పరిష్కారమవుతాయన్న నమ్మకం ప్రభుత్వానికి ఏర్పడింది.

## హైదరాబాద్లోకి చొరబడ్డ బంగ్లాదేశ్ వాసులు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 14**

హైదరాబాద్, సైబరాబాద్ శివారు ప్రాంతాల్లో అక్రమంగా నివసిస్తున్న 20 మంది బంగ్లాదేశ్ వాసులను పోలీసులు గుర్తించారు. వారి నుంచి వివరాలు సేకరించి సరిహద్దు భద్రతా దళం (BSF)కి అప్పగించారు. హైదరాబాద్ నగరంలో ఇదివరకే పలుమార్లు బంగ్లాదేశీయులను తెలంగాణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## జూబ్లీహిల్స్ సర్వే బీఆర్ఎస్ కే ఆధిక్యం రేవంత్ ను మించిన కేసీఆర్ పాపులారిటీ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 14**

తెలంగాణ రాజకీయాలను మరోసారి వేడెక్కించిన జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉపఎన్నిక ఫలితాలు ఆసక్తికరంగా మారాయి. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఖాళీ అయిన ఈ స్థానాన్ని దక్కించుకోవడానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తీవ్రంగా కృషి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో 'మూడ్ ఆఫ్ ది పబ్లిక్ అండ్ పాపులేషన్' సంస్థ నిర్వహించిన సర్వే సంచలన విషయాలను బయటపెట్టింది.

సర్వే ఫలితాల సారాంశం

సర్వే ప్రకారం, బీఆర్ఎస్‌కి 44.91% మద్దతు లభించగా, కాంగ్రెస్‌కి 37.33% మద్దతు లభించింది. బీజేపీ కేవలం 0.55% ఓట్లతో వెనుకబడింది. ఇంకా 13.02% మంది ఓటర్లు తమ అభిప్రాయాన్ని వెల్లడించలేదు. ఈ ఫలితాలు బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య తీవ్రమైన పోటీని సూచిస్తున్నాయి. అయితే అంతిమంగా బీఆర్ఎస్ కే ఆధిక్యం లభించింది.

రేవంత్ రెడ్డి పాలనపై అసంతృప్తి

సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి ఉన్నట్లు సర్వే వెల్లడించింది. కేవలం 28.40% మంది మాత్రమే ఆయన పాలన పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీల అమలులో జాప్యం, జూబ్లీహిల్స్‌లో నెలకొన్న తాగునీరు, విద్యుత్ కోతలు, రోడ్ల సమస్యలు వంటి స్థానిక సమస్యలు ప్రజల అసంతృప్తికి ప్రధాన కారణాలుగా ఉన్నాయి.

కేసీఆర్ వర్సెస్ రేవంత్ ఎవరి పాలన బెటర్?

ఏ ముఖ్యమంత్రి పాలన బాగుందని అడిగిన ప్రశ్నకు.. ఎక్కువ మంది ప్రజలు కేసీఆర్‌కి మద్దతు పలికారు. ఏకంగా 55.68% మంది కేసీఆర్ పాలన బాగుందని చెప్పగా, రేవంత్ రెడ్డికి కేవలం 28.40% మద్దతు మాత్రమే లభించింది. రైతు బంధు, దళిత బంధు, 24 గంటల విద్యుత్ వంటి గత ప్రభుత్వ పథకాలు కేసీఆర్‌కు బలమైన ప్రజాదరణను కల్పించాయి.

అభ్యర్థులపై ప్రజల అభిప్రాయం

బీఆర్ఎస్ తరపున పోటీ చేయనున్న దివంగత ఎమ్మెల్యే భార్య మాగంటి సునీతమ్మకు ప్రజల మద్దతు గణనీయంగా ఉంది. ఆమెకు 46.60% మద్దతు లభించింది. సానుభూతి, స్థానికంగా ఆమె కుటుంబానికి ఉన్న పట్టు ఇందుకు కారణాలు. కాంగ్రెస్ తరపున మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌కు 22.72% మద్దతు, మరో అభ్యర్థి నవీన్ యాదవ్‌కు 15.90% మద్దతు ఉన్నట్లు సర్వేలో తేలింది. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి 4.54% మద్దతు లభించింది. ఈ సర్వే ఫలితాలు జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య గట్టి పోటీని సూచిస్తున్నాయి. కానీ బీఆర్ఎస్ కే స్వల్ప ఆధిక్యం కనిపిస్తోంది. ఈ ఎన్నికల ఫలితం తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీసే అవకాశం ఉంది.









## ఇంజనీరింగ్‌లో 1,19,666 మందికి సీట్లు



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అమరావతి : రాష్ట్రంలో ఇంజనీరింగ్ కోర్సుల ప్రవేశాలకు సంబంధించిన ఇఏపిసెట్ కౌన్సిలింగ్ ముగిసింది. ఇతర రాష్ట్రాల్లో ఇంటర్మీడియట్ చదివిన విద్యార్థుల స్థానికత అంశంపై కోర్టులో పెండింగ్‌లో ఉండటం వల్ల సీట్ల కేటాయింపు వాయిదా పడింది. తొలి, మలి దశల్లో నిర్వహించిన కౌన్సిలింగ్‌లో మొత్తం 1,19,666 మంది విద్యార్థులు ఇంజనీరింగ్‌లో ప్రవేశాలు పొందారు. తుది దశ కౌన్సిలింగ్ వివరాలను ఇఏపిసెట్ కన్వీనర్, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ గణేష్ గురువారం విడుదల చేశారు. ఇఏపిసెట్‌లో మొత్తం 1,84,249 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. రెండు దశల్లో నిర్వహించిన కౌన్సిలింగ్‌లో 1,29,012 మంది సీట్ల కోసం దరఖాస్తు చేసుకోగా, వీరిలో 1,28,712 మంది అర్హత సాధించారు. రాష్ట్రంలో ఉన్న 246 ఇంజనీరింగ్ కళాశాలల్లో కన్వీనర్ కోటా కింద 1,53,964 సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిల్లో 1,19,666 సీట్లు భర్తీ కాగా, 34,298 సీట్లు భర్తీ కాలేదు. ఎపి స్పోర్ట్స్ అథారిటీ నుంచి మెరిట్ లిస్ట్ రాక పోవడంతో 677 మందికి సీట్లు కేటాయింపు రాలేదు. లిస్ట్ వచ్చిన తరువాత వీరికి సీట్ల కేటాయింపు ఉంటుంది.

## పులివెందుల విజయంపై స్పందించిన సీఎం చంద్రబాబు



**పులివెందుల నివాస్ న్యూస్ ఆగస్టు 14**

పులివెందులలో ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరిగాయి అందుకే పులివెందులలో 11 మంది నామినేషన్లు వేశారు పులివెందుల కౌంటింగ్‌లో ఓటర్ల స్లిప్పులు దొరికాయి 30 ఏళ్ల తర్వాత ఓటు వేశామని స్లిప్పులు పెట్టారు జగన్ అరాచకాల నుంచి ప్రజలు బయటపడుతున్నారు-సీఎం

## సెలబ్రిటీల శునక ప్రేమ మంచిది కానీ



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 14**

ఢిల్లీ హైకోర్టు నగరంలో కుక్కల జాడ కనిపించడానికి వీల్లేదని, నిర్ణీత గడువు లోగా వాటిని షెల్టర్స్ కు తరలించాలని తీర్పు ఇవ్వడం సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారి తీసింది. పలువురు సెలబ్రిటీలు ఈ చర్యను ఖండిస్తున్నారు. జయం హీరోయిన్ సదా ఏకంగా భోరున కన్నీళ్లు పెట్టుకుంటూ వీడియో విడుదల చేయగా జాన్వీ కపూర్, వరుణ్ ధావన్, సోనాక్షి సిన్హా, భూమి పెడ్నేకర్ తదితరులు సామజిక మాధ్యమాల ద్వారా న్యాయస్థానం తీర్పుకి వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. వీళ్ళ జంతు ప్రేమ అర్థం చేసుకోదగినదే అయినా నెటిజెన్లు వాస్తవిక కోణంలో లేవనెత్తుతున్న కొన్ని ప్రశ్నలు ఆలోచింపజేసేలా ఉన్నాయి.

సినీ తారలు మద్దతు ఇస్తున్న వీధి కుక్కల వల్ల నిత్యం ప్రమాదాల బారిన పడుతున్న పిల్లలు, వృద్ధులు, స్త్రీల సంఖ్య లక్షల్లో ఉంటోంది. కొందరు రేబీస్ బారిన పడి ప్రాణాలు కోల్పోగా ఎందరో మానసిక సమస్యలతో పిచ్చోళ్లలా బ్రతుకుతున్నారు. ఈ రోజుకీ అర్ధరాత్రి దాటితే ఎన్నో నగరాలు, పట్టణాల్లో హఠాత్తుగా మనుషుల మీద దాడి చేసే కుక్కల వందలు వేలల్లో ఉంటాయి. హైదరాబాద్, బెంగళూరు లాంటి అభివృద్ధి చెందిన నగరాల్లోనూ ఈ బెడద తీవ్రంగా ఉంది. ఒక్క ఢిల్లీలోనే ఆరు లక్షల కుక్కలు ఉన్నట్టు ఒక అంచనా. సమస్య ఇంత తీవ్రంగా ఉంది కాబట్టే కోర్టు అలాంటి జడ్జ్‌మెంట్ ఇవ్వాల్సి వచ్చింది. ముగ్గురు జడ్జీలతో దీన్ని మళ్ళీ పునఃసమీక్షించి కొత్త తీర్పు వెలువరించే అవకాశముందని ఢిల్లీ మీడియా రిపోర్ట్.


ఇప్పుడు సపోర్ట్ చేస్తున్న సెలబ్రిటీలు ఎవరూ రాత్రి పూట టూ వీలర్స్ మీద వెళ్లడం కానీ, నడుచుకుంటూ వీధుల్లో తిరగడం కానీ చేయరు. ఇంట్లో ఎక్కిన కారు మళ్ళీ గమ్యస్థానం చేరుకున్నాకే దిగుతారు. విమానాలు, ఖరీదయిన వాహనాల్లో తిరిగే వీళ్లకు సగటు మనుషులు తింటున్న కుక్క కాట్లు రుచి చూసి ఉండరు. ఇంట్లో లక్షలు ఖరీదు చేసే ఫారిన్ బ్రీడ్లను పెంచుకుంటారు కానీ వీధి కుక్కలను తెచ్చి పెంచుకోరు. ఇవి నెటిజెన్ల అడుగుతున్న లాజిక్కులు. ప్రభుత్వాల బాధ్యత కుక్కల పట్ల ఎంత ఉన్నా జంతువులు మనుషుల కంటే ఖచ్చితంగా విలువైనవి కాదు. ఆ కోణంలో ఆలోచిస్తే వాస్తవాలు అర్థమవుతాయి.

## తొలగింపులకు కారణాలేమిటి?

న్యూఢిల్లీ : బీహార్ శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేకంగా చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రకియలో తొలగించిన ఓటర్ల వివరాలను ప్రచురించాలని, ఎందుకు తొలగించాల్సివచ్చిందో ఆ కారణాలను కూడా వివరించాలని కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఎస్ఐఆర్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై గురువారం కూడా విచారణ కొనసాగింది.

## భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపధ్యంలో జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, పోలీస్ కమీషనర్లు మరింత అప్రమత్తంగా ఉండి ఏవిధమైన ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ. గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు.

**వచ్చే 24 గంటలు మరింత అప్రమత్తంగా ఉండాలి**
**వరద సహాయక చర్యలకు జిల్లాకు రూ. కోటి మంజూరు**
**ఉమ్మడి పది జిల్లాలకు ప్రత్యేక సీనియర్ అధికారులు**
**సెలవుల్లో ఉన్న అధికారుల, సిబ్బంది వెనక్కు**
**భారీ వర్షాలు, సహాయక చర్యలపై కలెక్టర్లు, ఎస్పీలతో రెవెన్యూ, విపత్తుల నిర్వహణాశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీడియో కాన్ఫరెన్స్**







**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు, 14 నివాస్ న్యూస్ ప్రతినిధి:-** రాష్ట్ర వ్యాప్తంగా మరో రెండు మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉంటాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపధ్యంలో జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, పోలీస్ కమీషనర్లు మరింత అప్రమత్తంగా ఉండి ఏవిధమైన ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ. గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై తెలంగాణ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ రావుతో కలసి గురువారం నాడు సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గడచిన 24 గంటల్లో 10 సెంటీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదైన భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, ఆసిఫాబాద్, పెద్దపల్లి, కరీంనగర్ తదితర జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులపై కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రాబోయే 24 గంటల్లో రెడ్ అలెర్ట్‌గా ఉన్నమెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలలో తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్లను అప్రమత్తం చేశారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ భారీ వర్షాల నేపధ్యంలో తీసుకోవలసిన సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయిలు విడుదల చేశామని అవసరమైతే మరిన్ని నిధులు విడుదల చేయడానికి సిద్దంగా ఉన్నామని తెలిపారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు.

సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ లో మున్సిపల్, మెట్రో వాటర్ బోర్డు, ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు.

రైల్వే లైన్లు, లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

చిన్న చిన్న వర్షాలు 200 మిల్లీమీటర్లకే బ్యాక్ వాటర్ వల్ల అక్కడున్న ప్రజలను తరలించవలసి వస్తుందని దీనికి శాశ్వత పరిష్కారం కోసం అక్కడున్నవారిని తరలించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు.

ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యంగా హైదరాబాద్ నగరంతో పాటు జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టరు మను చౌదరి, జిల్లా ఎస్.పి పద్మజా, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ పాల్గొన్నారు. జిల్లా కలెక్టరు మాట్లాడుతూ నిన్నటి నుండి జిల్లా తక్కువ వర్షపాతం నమోదయ్యిందని, జిల్లాలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం తో పాటుఈరోజు జిల్లాలో పాఠశాలలకు సెలవు ప్రకటించడం జరిగిందన్నారు. ఆర్ అండ్ బి, ఇరిగేషన్, మెడికల్, పోలీస్, మత్స్య, తదితర శాఖ అధికారులను అప్రమత్తం చేయడం జరిగిందన్నారు.....

## గుండ్ల సింగారం బాలాజీ బంజారా కాలనీలో కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ తీజ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో తీజ్ ఉత్సవాలు





**హనుమకొండ జిల్లా ఆగస్టు 14 న్యూస్** వరంగల్ జిల్లా హనుమకొండ గుండ్ల సింగారం లో తీజ్ ఉత్సవాలు మూడవ రోజున అమ్మాయిలు గ్రామ ప్రజలు తొమ్మిది రోజులపాటు అంగరంగ వైభవంగా ఆటపాటలతో బంజారా ప్రతి ఏటా సాంప్రదాయ పద్ధతిగా జరుపుకునే పండుగ ఏక్ జాత్-ఏక్ వాత్ -ఏక్ వాట్ గ్రేటర్ వరంగల్ లోని బాలాజీ బంజారా కాలనీ బంజారా కుటుంబం ఒకే వేదికపై మన సంస్కృతి సాంప్రదాయాలను విశ్వవ్యాప్తిగా చేస్తూ రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో గోర్ బంజారా పవిత్ర పండుగ అయినా తీజ్ ఉత్సవాలను సెకండ్ డివిజన్ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ మరియు మాజీ కార్పొరేటర్ బానోత్ కల్పన సింగ్ లాల్ , శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ తీజ్ ఉత్సవాల జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా రాజు నాయక్, ముఖ్య సలహాదారులు పోరిక ఈశ్వర్ సింగ్, నునావత్ జవహర్ లాల్, మూడవత్ రామచంద్రు నాయక్, గుగులోతు హనుమంతు, భూక్య మోహన్ నాయక్ ,మాలోతు పులి రాజు, గుగులోతు శ్రీనివాస్, అజ్మీర వెంకటేష్, శ్రీను ,ఈశ్వర్ ,భూక్య మురళి ,బోడ రాజేందర్, ధర్మానాయక్ ,వెంకయ్య నాయక్, ఈశ్వర్ సింగ్ ,చోక్లా నాయక్ ,లాలూ నాయక్ ,కిషన్ ,మంజీ నాయక్, శంకర్, శ్రీనివాస్ ,వెంకన్న , బానోత్ హరిలాల్ ,రాందాస్ ,పాన్య నాయక్, రమేష్ నాయక్ ,రాజు నాయక్, దేవ్ సింగ్ నాయక్, బాలు నాయక్, రవినాథ్, జాట్ మాల్ నాయక్, పఠాన్ నాయక్ ,తారాచంద్, హరి సింగ్ నాయక్ ,శివాని, స్వాతిక , సబిత ,సంగీత ,సరిత ,వసంత, మహేశ్వరి, మనస్విని ,ప్రశాంతి,

తరుణి ,వైష్ణవి ,హారిక, బిందు ప్రియా ,కావ్య ,అలేఖ్య, దీప్తి ,శార్వాణి ,సాయి ప్రియ, మేఘన, వెన్నెల ,అనూష, మొదలైన వారు పాల్గొనడం జరిగింది కావున ప్రజలందరూ పెద్ద ఎత్తున హాజరై తీజ్ తొమ్మిది రోజులు అంగరంగ వైభవంగా నిర్వహించాలని కమిటీ సభ్యులందరూ నిర్ణయించడం జరిగింది. కావున రోజు సాయంత్రం 6 గంటల నుండి కార్యక్రమానికి ప్రజలందరూ పాల్గొనాలని కోరడం జరిగింది...

## 122 కోట్ల ప్రత్యేక బడ్జెట్‌తో తెలంగాణ మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.తెలంగాణ ప్రభుత్వం మత్స్యరంగ అభివృద్ధి / మత్స్యకారుల సంక్షేమానికి చారిత్రాత్మక అడుగులు తెలంగాణ ప్రభుత్వం చేపల ఉత్పత్తి పెంపు, మత్స్యకారుల జీవనోపాధి బలోపేతం మరియు రాష్ట్ర మత్స్యరంగాన్ని శాస్త్రీయ, స్థిరమైన, సమాజ కేంద్రీకృత విధానంలో అభివృద్ధి పరచేందుకు కట్టుబడి ఉంది. ఈ దిశగా రాష్ట్రంలోని జలాశయాలు, చెరువులు, కాలువలు, నదులు మరియు ఆక్వాకల్చర్ చెరువులను గరిష్ట ఉత్పాదకతకు వినియోగించేందుకు చారిత్రాత్మక ప్రతిపాదనలు ఆమోదించబడ్డాయి. మొత్తం ?122 కోట్ల ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించడం ద్వారా, రాష్ట్ర మత్స్యకారుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపబడుతున్నాయి. చేప పిల్లల / రొయ్య పిల్లల విడుదల కార్యక్రమం

చేప పిల్లల విడుదల:

మొత్తం 84.62 కోట్ల చేప పిల్లలు విడుదల.

వ్యయం: 93.62 కోట్లు.

33 జిల్లాల్లోని 26,326 నీటి వనరులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం.

100% ప్రభుత్వ గ్రాంట్‌పై చేప పిల్లల పంపిణీ.

రొయ్య పిల్లల విడుదల:

మొత్తం 10 కోట్ల రొయ్య పిల్లలు విడుదల.

వ్యయం: ?28.60 కోట్లు.

ఎంపిక చేసిన 300 నీటి వనరులు ఈ పంపిణీకి ఎంపిక.

100% ప్రభుత్వ గ్రాంట్‌పై రొయ్య పిల్లల పంపిణీ.

(చేపలు / రొయ్య పిల్లల పంపిణీ కలిపి వ్యయం

122.22 కోట్లు

లబ్ధిదారులు

ప్రత్యక్ష లబ్ధిదారులు: రాష్ట్రంలోని 6,152 మత్స్యకార సంఘాలకు చెందిన 4.21 లక్షల మత్స్యకారులు.

పరోక్ష లబ్ధిదారులు: సుమారు 10 లక్షల మంది ‚ ఆదాయం పెరగడం, జీవనోపాధి స్థిరపడడం.

మత్స్యకారుల సంక్షేమ చర్యలు ‚ గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ 2025%-26

కవరేజ్: 4.21 లక్షల క్రియాశీల మత్స్యకారులు.

ప్రమాద మరణం/శాశ్వత వైకల్యం 5,00,000

పాక్షిక వైకల్యం 2,50,000

ప్రమాదం కారణంగా ఆసుపత్రి ఖర్చు ?25,000

ప్రీమియం మొత్తం: ?134 లక్షలు ‚ పూర్తిగా ప్రభుత్వ భారం. రాష్ట్ర ప్రభుత్వ దృష్టి

ఈ కార్యక్రమాలు చేపల ఉత్పత్తి మరియు ఉత్పాదకతను గణనీయంగా పెంచడమే కాక, మత్స్యకారుల ఆదాయం, జీవన ప్రమాణాలను మరింత మెరుగుపరుస్తాయి.

122 కోట్లకు పైగా కేటాయించడం ద్వారా, మత్స్యరంగ అభివృద్ధిలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తోంది. కృతజ్ఞతలు / పిలుపు

రాష్ట్ర మత్స్యకార సమాజం, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క కి మత్స్యరంగ అభివృద్ధి మరియు మత్స్యకారుల సంక్షేమానికి చూపిన నిబద్ధతకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది.

రాష్ట్రవ్యాప్తంగా చేపలు / రొయ్య పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని గౌరవ మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు సమక్షంలో అధికారికంగా ప్రారంభించనున్నారు.

ప్రజా ప్రతినిధులు, అధికారులు, మత్స్యకార సంఘాల సభ్యులు చురుకుగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మత్స్యశాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి విజ్ఞప్తి చేశారు. విడుదల మత్స్యశాఖ మంత్రివర్యులు శ్రీ వాకిటి శ్రీహరి తెలంగాణ ప్రభుత్వం

## రోధిస్తున్న భారతమాత,,,!

### సబ్బు కలం






తాను కన్నబిడ్డలను
చేతుల్లోకి తీసుకుని
దిక్కులు పిక్కటిల్లునట్లు
రోధిస్తున్న భారతమాత
ఆడపిల్లలను పైడిబొమ్మలను చేసి
కండకావరమెక్కిన పోకిరీ వెదవల
పాశవిక చేష్టలకు బలియవుతుంటే
వాళ్ళు రక్తకన్నీళ్లతో
దేశం తడిసిముద్దవుతోంది
దిక్కూమొక్కూ లేని
ఆడపడుచులు యువకులను
కులం మతం
పేరుతో బలితీసుకుంటున్న అసాంఘిక
శక్తులను రూపుమపలేమా,,,,!
ఒక్కసారి ఆలోచించండి,,,,,,
మతమౌఢ్యం తలకెక్కి విషం
గ్రక్కే తలబిరుసు రాజకీయ
దుర్మార్గుల కోరలు పీకలేమా,,,,,,,,!?
ఈ నరరూప రాక్షసులకు అండగా
నిలిచే వికృత దేశాల కీచకులను,,,,,,,
సభ్యసమాజం నుంచి వెలివేసి
ఉరితీయలేమా,,,,,,!?
మనుషిని మనుషులుగా చూడలేని
రాక్షస ప్రవృత్తి ఏ దేశం దైతేనేం
ఎవరైతేనేం,,,,,,
ఖండఖండాలు చేసి కాకులకు
గద్దలకు వేస్తేనే తగిన శాస్తి,,,,,,,
ఈ దుర్మార్గాలను చూసి మన
కళ్ళల్లోంచి నిప్పులు రాలకపోతే ఇదే
కనువిందైతే మనుషులమే
కాదు,,,,,,,,ఇది గుర్తుంచుకొని
ప్రవర్తించండి,,,,,,,
దేశమాత ఒక్కోబిడ్డ అడవిపూచిన
పూవుల్లా రాలిపడుతుంటే,,,,,,,,
ఆకాశం చిల్లులు పడేలా అగ్ని
ధారలు కురిపిస్తోంది,,,,,,,
ఈ దేశంలో ఉంటే మనుషులైనా
ఉండాలి లేక ముష్కర రక్కసులైనా
ఉండాలి,,,,,,!

సబ్బు నాగయ్య ప్రజా కవి
రా జుపేట సెల్:-9573996828


## సురక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలలకు జాతీయ జెండా మరియు జాతీయ నాయకుల ఫోటోల పంపిణీ..




**నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా...** మక్తల్ మున్సిపాలిటీలో కొత్తగా ఏర్పాటు చేసిన బీసీ కాలనీ మరియు జగజ్జీవన్ రామ్ కాలనీ లలో కొత్తగా ఏర్పాటు చేసిన పాఠశాలలకు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా మరియు జాతీయ నాయకులు మహాత్మ జ్యోతిరావు బాపులే,అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్ చిత్ర పటాలను సురక్షా ఫౌండేషన్ ఆధ్వర్యం లో అందించడం జరిగింది.గతం లో కూడా వేరే పాఠశాలలకు మా ఫౌండేషన్ ఆధ్వర్యం లో పుస్తకాలు, పలకలు కూడా అందించడం జరిగిందని సురక్ష ఫౌండేషన్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.కొత్తగా ఏర్పాటు అయిన పాఠశాలలకు జాతీయ నాయకుల చిత్రపటాలను ,జెండా లను అందించడం చాలా ఆనందంగా ఉందని సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సురక్ష ఫౌండేషన్ సభ్యులు రాజు, నరేందర్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గీత, నందిత, సిఆర్పి సునీత పాల్గొన్నారు

## ప్రకృతి ప్రేమికుడు కె ఎన్ రాజశేఖర్ కు అరుదైన గౌరవం.

**గవర్నర్ ఇచ్చే తేనేటి విందుకు హాజరు కావాలని ఆహ్వానం**



**నివాస్ న్యూస్ కొత్తగూడెం** ప్రపంచ పర్యావరణ పరిరక్షణ కొరకు,ప్లాస్టిక్ బొకేలు వద్దు పచ్చని మొక్కలే ముద్దు, ప్రకృతి హరిత దీక్ష,మొక్క మట్టి గణపతి,మరియు ప్రతిరోజు ఏదైనా ఒక మొక్కనీ నాటే కార్యక్రమాన్ని చేపట్టి నేటికి 1871రోజు.ఈ కార్యక్రమాన్ని గుర్తించి 2024 సెప్టెంబర్ 29న 114వ మన్ కీ బాత్ కార్యక్రమంలో భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ చే ప్రశంసలు పొంది,ఢిల్లీ కర్తవ్య పద్ లో వేడుకలు చూడటానికి రిపబ్లిక్ డే నాడు హాజరయ్యారు.సింగరేణియన్ ప్రకృతి ప్రేమికుడు కె ఎన్ రాజశేఖర్ సింగరేణి సంస్థ సీఎండి బలరాం నాయక్ చేతులమీదుగా నాలుగు సార్లు అవార్డు తీసుకున్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్,జిల్లా ప్రముఖుల నుండి ప్రజల నుండి ప్రశంసలు అందుకున్న విషయం తెలిసిందే.


## ఆర్‌పిఎఫ్ అధికారికి ప్రెసిడెన్షియల్ మెడల్



గుంటూరు జిల్లా ప్రతినిధి : గుంటూరు రైల్వే డివిజన్ ఆర్‌పిఎఫ్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ గోళ్లమూడి మధుసూదనరావుకు ప్రెసిడెన్షియల్ మెడల్ లభించింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రకటించిన అవార్డుల జాబితాలో మధుసూదనరావు పేరును కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా రైల్వే ప్రొటెక్షన్ ఫోర్సులో చేరిన మధుసూదనరావు ప్రమోషన్లు పొందుతూ వివిధ హోదాల్లో పనిచేశారు. ప్రస్తుతం డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్‌గా కొనసాగుతున్నారు. ప్రసిడెంట్ మెడల్ సాధించిన ఆయన్ను రైల్వే సౌత్ సెంట్రల్ జనరల్ మేనేజరు సంజరుకుమార శ్రీవాస్తవ, డిఆర్ఎం సుదేషన్ సేన్, పలువురు అధికారులు అభినందించారు.

## అనుమతులు లేకుండా జరుగుతున్న ఓ అక్రమ షెడ్డు నిర్మాణం స్థానిక ప్రజల ఆగ్రహానికి కారణమవుతోంది. పట్టించుకోని మున్సిపల్ అధికారులు..










మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ దమ్మాయిగూడ ఆగస్టు, 14 నివాస్ న్యూస్ ప్రతినిధి:- దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని చీర్యాలలో అనుమతులు లేకుండా జరుగుతున్న ఓ అక్రమ షెడ్డు నిర్మాణం స్థానిక ప్రజల ఆగ్రహానికి కారణమవుతోంది. ఈసీఐఎల్ నుండి కీసర వెళ్లే ప్రధాన రహదారికి ఆనుకుని భారీ స్థాయిలో షెడ్డు నిర్మాణం జరుగుతున్నప్పటికీ, మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. ఈ అక్రమ నిర్మాణంపై దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ మరియు టౌన్ ప్లానింగ్ అధికారికి పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎటువంటి చర్యలూ తీసుకోలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. "ప్రధాన రహదారి పక్కనే ఇంత పెద్ద నిర్మాణం జరుగుతున్నా అధికారులకు కనిపించలేదా? లేక చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారా?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు, వారిని ప్రోత్సహిస్తున్నారని ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఇలాంటి అక్రమాలకు సహకరిస్తున్న స్థానిక అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు త్వరగా స్పందించి, ఈ అక్రమ షెడ్డు నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరుతున్నారు....

## కర్ని చెరువు ఉధృతంగా అలుగుపారుతున్న రోడ్డుకు ఇరువైపులా ట్రాక్టర్లు అడ్డంపెట్టి ప్రజల్ని వెళ్లకుండా ఆపేసిన అధికారులు



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం కర్నే. గ్రామ సమీపంలో. ఇది ప్రతి సంవత్సరం జరుగుతున్నటువంటి తంతు సంబంధిత అధికారుల నుండి ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం చేత ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు దాదాపు 13 గ్రామాల ప్రజలు అనారోగ్యంతో బాధపడుతూ ఏదైనా ఎమర్జెన్సీ వస్తే మక్తల్ చేరుకోవాలంటే తప్పకుండా పారేవుల చిట్యాల కర్ని దగ్గర చెరువులు అలుగులు దాటాల్సిన పరిస్థితి తప్పకుండా ఉంటుంది ఇట్టి పరిస్థితులలో ఏ విధంగా మక్తల్ చేరుకోవాలి ఎన్నో సంవత్సరాల నుంచి అధికారులకు కనిపించట్లేదా వర్షాకాలం వస్తేనే గుర్తు వస్తుందా ప్రజల బాధలు అధికారులకు పట్టవా ఎమర్జెన్సీ డెలివరీ పేషెంట్స్ అత్యవసర చికిత్స కోసం ఎవరైనా అర్ధరాత్రి వెళ్లాల్సిన పరిస్థితి వస్తే ఎలా వెళ్లాలి ఇప్పటికైనా ప్రజల క్షేమం కోరి సంబంధిత శాఖ వారు శాశ్వత పరిష్కారాన్ని చేయవలసిందిగా మనవి మక్తల్ నుండి అనుగొండ రోడ్డు మూడు గ్రామాల దగ్గర బ్రిడ్జి నిర్మాణం చేసి ప్రజలకు అంతరాయం కలగకుండా వెంటనే చర్యలు చేపట్టవలసిందిగా ప్రజలందరూ కోరుకుంటున్నారు ఇట్టి సమస్య ఇదే విధంగా కొనసాగితే ప్రజల ఆగ్రహానికి ప్రభుత్వం గురికాక తప్పదు

## వికారాబాద్ జిల్లాలో కంపించిన భూమి

### భయంతో పరుగులు తీసిన ప్రజలు





**వికారాబాద్ జిల్లా నివాస్ న్యూస్ఆగస్టు 14**

వికారాబాద్ జిల్లాలో భూ ప్రకంపనలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేశాయి. ఈ తెల్లవారుజామున 4 గంటల సమయంలో పరిగి మండలంలో భూ ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా బసిరెడ్డిపల్లి, రంగాపూర్, న్యామత్‌నగర్‌లో మూడు సెకన్లపాటు భూమి కంపించింది. ఏం జరుగుతుందో తెలియక భయభ్రాంతులకు గురైన ప్రజలను ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. భూకంప తీవ్రత, ఇతర వివరాలు తెలియాల్సి ఉంది.

## మహబూబాబాద్ జిల్లా కురవి తహసీల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం పట్ల నిర్లక్ష్యం

**సమాచారం అడిగితె బీరుసుగా సమాధానం చెపుతున్న డిప్యూటీ తహసీల్దార్ హైకోర్టులో కేసు ఉంటే ఏ సమాచారం ఇవ్వమని చెపుతున్న డిప్యూటీ తహసీల్దార్ తన భూమి సంబందించిన సమాచారం తనకు ఇవ్వక పోవడం ఏంటి అని ప్రశ్నిస్తే నీకు తెలుగు రాదా చదువుకోలేదా తెలివి ఉందా అంటూ హేళన చేస్తున్న డిప్యూటీ తహసీల్దార్, పిర్యాదు దారుడు తరపున ఫోన్ లో మాట్లాడిన సీనియర్ జర్నలిస్ట్ తో అదే తీరుఫోన్ కట్ చేస్తూ ఫోన్ ఇచ్చిన పిర్యాదుదారుని పట్ల దురుసుతనం**




మహబూబాద్ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 14 కురవి మండల కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డు చూస్తేనే ఈ రెవిన్యూ నిర్లక్ష్యం బయట పడుతుంది. ఎన్ని సార్లు పిర్యాదు చేసిన మొదటి నాగలి సక్కగా ఉంటే కదా రెండో నాగలి సాలుకు పొయ్యేది కురవి డిప్యూటీ తహసీల్దార్ పై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకపోతే జిల్లాలో రెవిన్యూ శాఖ నిర్లక్ష్యంపైన రాష్ట్ర సమాచార కమిషనర్ కి పిర్యాదు చేస్తాం డి. వై. గిరి సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్

## కారులో నగలు చోరీ. 40 గ్రాముల బంగారం అపహరణ.





**తిరుమల నివాస్ న్యూస్ ఆగస్టు 14**

తిరుమల నారాయణగిరి సమీపంలో పార్కు చేసిన కారుకు కన్నం వేసిన చోరులు. తమిళనాడుకు చెందిన భక్తులు దర్శనానంతరం చూసుకొని పోలీసులకు పిర్యాదు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న తిరుమల టూ టౌన్ పోలీసులు.

## చెంచు గూడెంలో చిన్నారిపై చిరుత దాడి


### దోర్నాల - శ్రీశైలం రహదారిపై నిరసన తెలిపిన చెంచులు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 14**

శ్రీశైలానికి 12 కి.మీ దూరంలోని చిన్నారు పట్ల చెంచుగూడెంలో చిరుతపులి దాడి చేసిన ఘటన కలకలం రేపింది. ప్రకాశం జిల్లా దోర్నాల మండలం చిన్నారుట్ల చెంచు గూడెంలో బుధవారం అర్ధరాత్రి నిద్రిస్తున్న కుడుముల అంజయ్య, లింగేశ్వరి దంపతులకు చెందిన చిన్నారి(3)పై చిరుతపులి దాడి చేసింది. సమీప అడవి నుంచి వచ్చిన చిరుతపులి తల్లి పక్కన నిద్రిస్తున్న చిన్నారిని ఈడ్చుకెళ్లింది. అక్కడే ఉన్న తండ్రి కేకలు వేసి చిరుతను వెంబడించడంతో.. గ్రామ శివారులో చిన్నారిని వదిలేసి వెళ్లింది. చిరుతపులి దాడిలో గాయపడిన చిన్నారిని సున్నిపెంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. సుమారు 70 ఏళ్లకు పైగా చిన్నారుట్ల గూడెంలో నివసిస్తున్నప్పటికి ఐటీడీఏ అధికారులు విద్యుత్ సౌకర్యం కల్పించడం లేదని చెంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దోర్నాల - శ్రీశైలం రహదారిపై వెళుతున్న ఆర్టీసీ బస్సులు, వాహనాలను నిలిపివేసి గంటపాటు నిరసన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న దోర్నాల అటవీ, పోలీసుశాఖ అధికారులు వచ్చి చెంచులతో చర్చించి ఆందోళనను విరమింపజేశారు.

## ఏపీ సీఎం సూచన మేరకు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన అనిత.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 14**

అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలి. ఆదివారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లకూడదు. కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 1800 425 0101లో సంప్రదించాలి. కాల్వలు, వాగులు, కల్వర్టుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి. సహాయ చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్ఆర్ఎఫ్ సిద్ధంగా ఉండాలి : హొంమంత్రి వంగలపూడి అనిత.

## పులివెందుల విజేత లతారెడ్డికి ఫోన్ చేసి అభినందించిన నారా భువనేశ్వరి




**పులివెందుల నివాస్ న్యూస్ ఆగస్టు 14**

పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ విక్టరీ ఘనవిజయం సాధించిన బీటెక్ రవి అర్ధాంగి లతారెడ్డి పులివెందులలో గెలిస్తే జోష్ ఎక్కువ కదా అంటూ భువనేశ్వరి స్పందన మనం అందరం ఒకే కుటుంబం అంటూ వ్యాఖ్యలు పులివెందుల జడ్పీటీసీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో బీటెక్ రవి అర్ధాంగి మారెడ్డి లతారెడ్డి తిరుగులేని విజయం సాధించడం పట్ల టీడీపీలో ఉత్సాహం ఉవ్వెత్తున ఎగసిపడుతోంది. ఇది కేవలం జడ్పీటీసీ ఉప ఎన్నికే అయినప్పటికీ, పరిస్థితుల నేపథ్యంలో ఎంతో ప్రాధాన్యత ఏర్పడగా... లతారెడ్డి ఘనవిజయంతో టీడీపీ అధినాయకత్వం సైతం సంతోషంలో మునిగితేలుతోంది. ఈ నేపథ్యంలో, ఏపీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి తాజాగా పులివెందుల విజేత మారెడ్డి లతారెడ్డికి స్వయంగా ఫోన్ చేసి అబినందనలు తెలిపారు. "లత గారూ.. మీరు సాధించిన విజయం పట్ల మేమెంతో హ్యాపీగా ఉన్నాం" అని అన్నారు. అందుకు లతారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. "థాంక్యూ అమ్మా... నా విజయానికి మీరు కూడా కారణం అమ్మా... అందరూ కలిసికట్టుగా కృషి చేశారమ్మా..." అంటూ వినమ్రంగా బదులిచ్చారు. అందుకు నారా భువనేశ్వరి స్పందిస్తూ... "అవును, ఈ విజయం అందరిదీ... ప్రతి ఒక్కరిదీ... అయినా పులివెందులలో గెలుపు అంటే ఇంకొంచెం జోష్ ఎక్కువ కదా! మీకు మరొక్కసారి శుభాభినందనలు... మనందరం ఒకే కుటుంబం" అని అన్నారు. "మీరు ఫోన్ చేసినందుకు చాలా సంతోషంగా ఉందమ్మా... జై తెలుగుదేశం" అంటూ లతారెడ్డి బదులిచ్చారు.

## ఎకరాకు రూ.10 వేల పరిహారమివ్వాలి

కొల్లిపర : ముంపు బారిన పడిన పొలాలను వెంటనే అంచనా వేసి నష్టపోయిన ప్రతి ఎకరాకూ రూ.10 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని, దీంతోపాటు మళ్లీ సాగుకు విత్తనాలను ఇవ్వాలని రైతు, కౌలురైతు సంఘాలు డిమాండ్ చేశాయి. వీటిని భూ యజమానితో సంబంధం లేకుండా బాధిత కౌల్దార్లకే ఇవ్వాలని నాయకులు కోరారు. భారీ వానల నేపథ్యంలో మండలంలోని అత్తోట, దంతులూరు, చివలూరు తదితర గ్రామాల్లో పైర్లు ముంపుబారిన పడగా వాటిని రైతు, కౌలురైతు సంఘాల నాయకులు గురువారం పరిశీలించి కౌల్దార్లతో మాట్లాడారు. ఇప్పటికే రెండుసార్లు వెద పెట్టామని, ఎకరాకు రూ.12 వేలకుపైగా ఖర్చు చేశామని, నీరు త్వరగా పోకపోతే మళ్లీ నాటాల్సి ఉంటుందని కౌల్దార్లు వివరించారు

## భూ నిర్వాసితుల పట్ల మొండిగా వ్యవహరిస్తున్న ప్రభుత్వము.




నివాస్ న్యూస్ ప్రతినిధి. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ0 కాచ్వార్ గ్రామములో భూనిర్వాసితుల పాదయాత్ర ప్రారంభించిన భూనిర్వాసితుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కిల్లె గోపాల్ . మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న భూనిర్వాసితుల పట్ల ప్రభుత్వము మొండిగా వ్యవహారిస్తున్నదని భూనిర్వసితుఇల సంఘం రాష్ట్ర కార్యదర్శి కిల్లే గోపాల్ విమర్శించారు. గురువారమ్ రోజు మక్తల్ మండల పరిధిలోని కాచ్వార్ గ్రామంలో భూ నిర్వాసితుల పాదయాత్రను కిల్లె గోపాల్ ప్రారంభించి మాట్లాడారు . గత నెల రోజులుగా అనేక రూపాలు ఆందోళన చేస్తూ నెల రోజులుగా జిల్లా కేంద్రంలో రీలే దీక్షలు చేస్తున్న నిర్వాసితులను ప్రభుత్వం పట్టించుకోవటం లేదన్నారు . బహిరంగ మార్కెట్ ధరకనుగుణంగా పరిహారం చెల్లించాలని పోరాడుతున్నా భూ నిర్వాసితుల పట్ల ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం దారుణం అన్నారు . ముఖ్యమంత్రి ఉమ్మడి పాలమూరు జిల్లా అయినప్పటికి భూ నిర్వాసితుల పట్ల వివక్షత కొనసాగుతున్నదని విమర్శించారు.. భువనగిరి జిల్లా గంధ మల్లలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య 24 లక్షలు ఇవ్వగా రాష్ట్ర మంత్రిగా శ్రీహరి సొంత నియోజక వర్గం మక్తల్ పరిధిలోని భూనిర్వాసితులకు ఎకరంకు కేవలం 14 లక్షలు ప్రకటించడం ఏమిటని ప్రశ్నించారు. కనీసం ముఖ్యమంత్రి నియోజకవర్గంలో లగచర్లలో ఇస్తున్న 20 లక్షలు కూడా ప్రకటించకపోవడం దారుణమని విమర్శించారు . నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భూనిర్వాసితులకు ఎకరముకు 40 లక్షల రూపాయలు పరిహారం ఇవ్వాలన్నారు. భూ నిర్వాసితుల సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట్రామరెడ్డి మాట్లాడుతూ భూ నిర్వాసితులకు న్యాయం జరిగే వరకూ ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు.పాదయాత్రకు మక్తల్ మాజి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మద్దతు ప్రకటించి మాట్లడారు . కాచ్వార్ నుండి కాట్రే పల్లి ఎర్నాగన్ పల్లి , కాచ్వార్ భునిర్వశితులా పాదయాత్ర లో ఉన్నారు. భూనిర్వసితుల సంఘం అధ్యక్షులు మాచందర్ ,ఉపాధ్యక్షులు ధర్మ రాజు మాట్లాడారు ఇప్పటికే మూడు మండల తాహాసిల్దార్ కార్యాలయాలకు ఆయా గ్రామాల నుంచి పాదయాత్రలు చేసి ప్రభుత్వానికి భూనిర్వశితుల గోడును వినిపించామన్నారు కలెక్టర్, ఎమ్మెల్యే ,మంత్రిని కలిసినప్పటికి ప్రభుత్వం నుంచి సానుకూలమైన ప్రకటన నేటి వరకు రావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే విధంగా ప్రభుత్వం మొండితనంతో వ్యవహరిస్తే ముఖ్యమంత్రి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు.పాదయాత్ర మద్దత్తుగా వచ్చిన రాజుల ఆసిరెడ్డి మాట్లాడారు.ముఖ్యమంత్రి నియోజక వర్గంలో ఉన్న భునిర్వశితులకు ఇచ్చిన పరిహారం మన మంత్రి సాధించక పోవడం దారణమన్నారు. కాచ్వార్ గ్రామం మక్తల్ మండల కేంద్రంలో తాహాసిల్దార్ కార్యాలయం ముట్టడించారు. నిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందించాలని బహిరంగ మార్కెట్ ధర కనుగుణంగా పరిహారం లెక్కించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగిన ధర్నా చెసారు. సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రాం ,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుంజనూరు ఆంజనేయులు .సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గోవింద్ రాజ్ ,భూనిర్వశిత్తుల సంఘం కాట్రే పల్లి నాయకులు కేశవులు ,రాఘవేంద్ర రెడ్డి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మక్తల్ డివిజన్ నాయకులు కిరణ్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు గౌడ్, సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ భూ నిర్వాసితుల సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చేందర్ ఉపాధ్యక్షులు ధర్మరాజు గౌడ్నాయకులు గోపాల్ రెడ్డి,తరుణ్ రెడ్డి తదితరులు ప్రసంగించారు . అనంతరం తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు

## పులివెందులలో చరిత్ర సృష్టించిన టిడిపి






**కడప జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 14**

పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించింది. రెండు చోట్ల వైసీపీ ఘోరంగా ఓడిపో యింది. పులివెందులలో ఏకంగా డిపాజిట్ కోల్పోయింది. పులివెందుల టీడీపీ చరిత్ర సృష్టించింది.

జడ్పీటీసీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి పై టీడీపీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి ఘన విజయం సాధించారు. 6వేల 33 ఓట్ల మెజారిటీతో లతారెడ్డి గెలుపొందారు. పులివెందులలో మొత్తం 10వేల 601 ఓట్లు పోలవగా టీడీపీ అభ్యర్థి లతారెడ్డికి 6వేల 716 ఓట్లు పోలయ్యాయి.

వైసీపీ అభ్యర్థి హేమంత్ రెడ్డికి 683 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. 30 ఏళ్ల తర్వాత పులివెందులలో జరిగిన స్థానిక ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించింది. దీంతో పార్టీ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయాయి.

వచ్చే ఎన్నికల్లో జగన్ కోటను బద్దలు కొడతాం..

పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచామన్న లతారెడ్డి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే గెలిపించాయని చెప్పారు. ప్రజలు స్వచ్ఛందంగా ఓటు వేసి గెలిపించారని తెలిపారు. ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని లతారెడ్డి హామీ ఇచ్చారు.

మరోవైపు పులివెందుల ప్రజాస్వామ్యం గెలిచిందని మంత్రి సవిత అన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్ పులివెందుల కోటను బద్దలు కొడతామన్నారు. ప్రభుత్వం చేసే అభివృద్ధి టీడీపీని గెలిపించిందన్న మంత్రి సవిత టీడీపీ గెలుపు కోసం కష్టపడిన కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

ఇక ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి ముద్దుకృష్ణా రెడ్డి విజయం సాధించారు. ఉప ఎన్నికల్లో ముద్దు కృష్ణా రెడ్డికి 12వేల 780 ఓట్లు రాగా.. వైసీపీ అభ్యర్థి సుబ్బారెడ్డికి 6వేల 513 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీంతో టీడీపీ అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డి 6వేల 267 ఓట్లతో గెలుపొందినట్లుగా ఎన్నికల అధికారులు ప్రకటించారు.

## పులివెందులలో వైసీపీ ఓటమిపై హొంమంత్రి అనిత కీలక వ్యాఖ్యలు





**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 14**

జగన్ పై ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో పులివెందుల తీర్పు చెబుతోందన్న అనిత వైసీపీకి డిపాజిట్ కూడా దక్కలేదని ఎద్దేవా పులివెందుల ఓటమి జగన్ కు చెంపపెట్టు అని వ్యాఖ్య పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో టీడీపీ ఘన విజయం సాధించడం ఆ పార్టీ శ్రేణుల్లో జోష్ నింపింది. జగన్ అడ్డాలో టీడీపీ జెండా ఎగురవేశామని ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు. ఈ విజయంపై ఏపీ హొంమంత్రి అనిత స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీ అధినేత జగన్ పై ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో పులివెందుల తీర్పు చెబుతోందని అనిత అన్నారు. వైసీపీ అభ్యర్థికి కనీసం డిపాజిట్ కూడా దక్కలేదని ఎద్దేవా చేశారు. గతంలో పులివెందులలో ఓటర్లు ధైర్యంగా ఓటు వేసే పరిస్థితి లేదని... ప్రస్తుతం కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజలు ధైర్యంగా ఓటు వేశారని చెప్పారు. పోలీసులను వైసీపీ నేతలు విమర్శించడం సరికాదని అన్నారు. పులివెందుల ఓటమి జగన్ కు చెంపదెబ్బ అని అని చెప్పారు. సీఎం చంద్రబాబు వయసుకు కూడా గౌరవం ఇవ్వకుండా జగన్ అనుచితంగా మాట్లాడటం వైసీపీ విష సంస్కృతికి నిదర్శనమని అన్నారు. ప్రజాస్వామ్యంపై నమ్మకాన్ని, విలువను పులివెందుల ప్రజలు పెంచారని తెలిపారు. ఓవైపు తనకు రక్షణ పెంచాలని కోరుతున్న జగన్... మరోవైపు పోలీసులపై నమ్మకం లేదంటూ వారిని దూషించడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని దుయ్యబట్టారు.

## పత్తి పైరుకు వానదెబ్బ

పెదకూరపాడు : భారీ వానల నేపథ్యంలో పత్తిపైరుకు నష్టం వాటిల్లే ప్రమాదం ఏర్పడింది. మండలంలో గతేడాది 8000 ఎకరాల్లో పత్తి సాగు చేయగా ఈ ఏడాది కూడా అదే విస్తీర్ణంలో సాగు చేసే అవకాశం ఉంది. చిన్న మక్కెన, లింగంగుంట్ల, పొడపాడు, ముస్సాపురం, పాటిబండ్ల జలాల్పురం, ఖమ్మంపాడు బలుసుపాడు గ్రామాలతో పాటు మిగిలిన గ్రామాల్లో పల్లపు నేలలు, వాగులు వెంట ఉన్న పొలాలు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంది. సుమారుగా 1500 నుంచి 2000 ఎకరాల వరకు నష్టం ఉండవచ్చునని అంచనా. ఇప్పటికే పత్తి పైరు నెల రోజులు దశకు చేరింది. పెట్టుబడి కూడా దాదాపు సగం వరకు పెట్టినట్లు రైతులు చెబుతున్నారు. ఈ దశలో వర్షం తమ పైర్లను ముంచేసింది.

# దేశ ప్రజలందరికీ 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 14

ప్రపంచ దేశాలలో అన్ని విధాలా బలమైన శక్తిగా భారతదేశం ఎదుగుతున్న తరుణం ఇది. ఇటువంటి సమయంలో దేశ సమగ్రతకు, భద్రతకు, ప్రగతికి సమైక్యంగా కృషి చేసేందుకు ఈ సందర్భంగా సంకల్పిద్దాం.

# మున్సిపల్ చట్ట సవరణ ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 14

తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ చట్ట సవరణ ఆర్డినెన్స్ 3కి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. ఈ ఆర్డినెన్స్ ద్వారా సంగారెడ్డి జిల్లాలో ఇంద్రీశం, జిన్నారం మున్సిపాలిటీల ఏర్పాటుకు ఆమోదం లభించింది. మున్సిపల్ ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు, కార్పొరేషన్ల మేయర్లు, డిప్యూటీ మేయర్ల ఎన్నికల్లో రాజ్యసభ సభ్యులకు సైతం ఓటుహక్కు కల్పించేలా తెలంగాణ మున్సిపల్ చట్టంలోని సెక్షన్-20కి సవరణ చేశారు.


# జగన్ అడ్డ లో టీడీపీ విన్పులివెందుల జడ్పీటీసీటీడీపీ కైవసం



ఆంధ్రప్రదేశ్ నివాసం ఆగస్టు 14

టీడీపీ అభ్యర్థి మా రెడ్డి లతా రెడ్డి 6,735 ఓట్లు.. వైస్సార్సీపీ అభ్యర్థి హేమంత్ రెడ్డి 685.ఓట్లు.

# పులివెందుల పోలింగ్ ఫలితాలు.



ఫారం-XXVI
(57(11), 59 & 92 నియమాన్ని చూడండి)

| (Table wise) | 1. | 2. | 3. | 4. | 5. | 6. | 7. | 8. | 9. | 10. | 11. | (I) | (II) | (III) | I+II+III |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| Table -1 | 77 | 874 | 24 | 2 | 0 | 0 | 2 | 5 | 6 | 1 | 1 | 992 | 12 | 2 | 1006 |
| Table -2 | 111 | 846 | 8 | 0 | 0 | 0 | 4 | 10 | 1 | 1 | 0 | 981 | 16 | 3 | 1000 |
| Table -3 | 76 | 878 | 6 | 0 | 0 | 0 | 0 | 13 | 0 | 1 | 1 | 975 | 22 | 1 | 998 |
| Table -4 | 95 | 858 | 4 | 1 | 1 | 0 | 0 | 9 | 8 | 0 | 0 | 976 | 24 | 0 | 1000 |
| Table -5 | 56 | 897 | 9 | 0 | 0 | 0 | 2 | 10 | 2 | 0 | 0 | 976 | 23 | 1 | 1000 |
| Table -6 | 82 | 887 | 9 | 0 | 0 | 0 | 3 | 4 | 3 | 0 | 0 | 988 | 11 | 1 | 1000 |
| Table -7 | 94 | 824 | 32 | 1 | 0 | 0 | 1 | 12 | 12 | 0 | 0 | 976 | 23 | 1 | 1000 |
| Table -8 | 92 | 652 | 9 | 0 | 0 | 0 | 2 | 16 | 3 | 0 | 0 | 774 | 14 | 2 | 790 |
| మొత్తము | 683 | 6716 | 101 | 4 | 1 | 0 | 14 | 79 | 35 | 3 | 2 | 7638 | 145 | 11 | 7794 |

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 14

మొత్తం పోలైన ఓట్లు...7638...
మారెడ్డి లతా రెడ్డి... టిడిపి...6716..
తుమ్మల హేమంత్ రెడ్డి వైసిపి... 683
ఇతరులు .....239
టిడిపి మెజారిటీ: 6033

# ప్రమాదంలో సింగూరు డ్యాం

వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఈఎన్సీకి లేఖ రాసిన ఎన్‌డీఎస్ఏ



సంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 14

సంగారెడ్డి జిల్లాలోని సింగూరు డ్యాం ప్రమాదంలో ఉందని, ఎలాంటి ఆలస్యం లేకుండా వెంటనే మరమ్మతులు చేపట్టాలని రాష్ట్ర నీటిపారుదల శాఖకు లేఖ రాసిన ఎన్‌డీఎస్ఏ రిజర్వాయర్ నీటి నిల్వ ప్రాంతంలో పలుచోట్ల మట్టికట్ట, రివిట్మెంట్ దెబ్బతిన్నాయని, పారపెట్ గోడ, మట్టికట్ట పైభాగంలో పగుళ్లు ఉన్నాయని తెలిపిన ఎన్‌డీఎస్ఏ సింగూరుకు దిగువన నిజాంసాగర్, మంజీరా డ్యాములు ఉన్నాయని, కాబట్టి ఈ డ్యాం పరిరక్షణ అత్యంత కీలకమైన అంశంగా పరిగణించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఈఎన్సీకి సూచించిన ఎన్‌డీఎస్ఏ సదరన్ రీజియన్ డైరెక్టర్.

# రేషన్ డీలర్ల కమీషన్ ఇక నేరుగా బ్యాంకు ఖాతాల్లోకి



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 14

పేదలకు రేషన్ సరుకులు పంపిణీ చేస్తున్న డీలర్లకు ప్రతి నెలా సప్లయ్ చైన్ మెనేజ్మెంట్ ద్వారా చెల్లిస్తున్న కమీషన్ సొమ్మును ఇక నుంచి డీలర్ల బ్యాంకు ఖాతాల్లోనే జమ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇందుకోసం డీలర్ల బ్యాంకు ఖాతాలు, పాన్ కార్డు వివరాలను అత్యవసరంగా సేకరించాలని ఆదేశిస్తూ సివిల్ సప్లయిస్ కమిషనర్ సౌరభ్ గౌర్ డీ.ఎస్.వో లు అందరికీ సర్క్యులర్ జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే 'ఎస్ఎన్ఏ-స్పార్ష్ పోర్టల్ కింద నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు డబ్బు జమ చేసేందుకు ఈ నెల 14వ తేదీ లోగా డీలర్ల డేటాను సేకరించి ఎస్సీఎం డేటా బేస్ తో అనుసంధానం చేయాలని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ పూర్తయితే డీలర్ల కమీషన్, ఇతర చెల్లింపులు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయని వివరించారు.

# ఎస్వీ మ్యూజియం అభివృద్ధి పనులపై అదనపు ఈవో సమీక్ష



తిరుమల నివాస్ న్యూస్ ఆగస్టు 14

తిరుమల, 2025 ఆగస్టు 12: తిరుమలలోని ఎస్వీ మ్యూజియం అభివృద్ధి పనుల పురోగతిపై టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి తిరుమలలోని అన్నమయ్య భవన్ లో మంగళవారం సాయంత్రం సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సివిల్, ఎలక్ట్రికల్, ఇంజినీరింగ్ పనులు, మ్యూజియం గైడ్స్, భద్రత, పారిశుద్ధ్యం, ఇతర సౌకర్యాలను ఉన్నత ప్రమాణాలతో తీర్చిదిద్ది ప్రపంచ స్థాయి ఆధునిక మ్యూజియంగా అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు. పనులను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఇన్ ఛార్జ్ చీఫ్ మ్యూజియం ఆఫీసర్ శ్రీ సోమన్నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు. టీటీడీ ముఖ్య ప్రజా సంబంధాల అధికారిచే జారీ చేయబడింది.

# రాష్ట్రంలో కొత్తగా టూరిస్ట్ పోలీసులు



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 14

పర్యాటకుల భద్రత కోసం ప్రత్యేకంగా టూరిస్ట్ పోలీస్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు డి.జి.పి జితేందర్ తెలిపారు. తొలి దశలో 80 మంది పోలీసులు పనిచేయనున్నారని చెప్పారు. అనంతగిరి, రామప్ప, సోమశిల, నాగార్జునసాగర్, బుద్ధవనం తదితర పర్యాటక ప్రాంతాల్లో స్వదేశీ, విదేశీ టూరిస్టులకు వీరు రక్షణ కల్పిస్తారని పేర్కొన్నారు. వచ్చే నెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఈ సిస్టమ్ అందుబాటులోకి వస్తుందని వెల్లడించారు.

# శ్రీవారి దర్శనం, గదుల పేరుతో నకిలీ వెబ్ సైట్లు భక్తులు అప్రమత్తంగా ఉండాలని టీటీడీ పిలుపు

తిరుమల నివాస్ న్యూస్ ఆగస్టు 14




తిరుమలలో ఇటీవల దేవుడి పేరు మీద నకిలీ వెబ్ సైట్లు సృష్టించి, భక్తులను తప్పుదోవ పట్టించి విరాళాలు, శ్రీవారి దర్శనం, ప్రసాదాల రూపంలో దండుకుంటున్నారు కొంతమంది కేటుగాళ్లు. దర్శనాలు, గదులు, ప్రసాదాల విషయంలో ఏర్పాటు చేసిన నకిలీ వెబ్ సైట్ల మాయలో పడితే ఆలస్యంగా అయినా మోసపోయామని తెలిసిపోతుంది. అచ్చంగా అసలు వెబ్ సైట్లను పోలినట్టే ఈ నకిలీ వెబ్ సైట్లు కూడా ఉండటం విశేషం. దాదాపు 30 కు పైగా నకిలీ వెబ్ సైట్ లను గూగుల్ నుంచి తొలగించారు అధికారులు. తిరుపతి జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్ ఆదేశాల మేరకు తిరుమల పోలీసులు గూగుల్ సెర్చ్ ఇంజన్ లో మొత్తం 32 నకిలీ వెబ్ సైట్లు గుర్తించి.. 28 వెబ్ సైట్లను తొలగించారు. శ్రీవారి భక్తులకు తిరుమల కొండపై కేవలం. https://www.Tirumala.org మాత్రమే తిరుమల తిరుపతి దేవస్థానం అధికారిక వెబ్ సైట్. మరే ఇతర వెబ్ సైట్లు అధికారిక వెబ్ సైట్లు కాదు, దీనిని భక్తులు గుర్తించి జాగ్రత్తలు వహించి మోసపోకుండా ఉండవలెనని టీటీడీ సూచించింది. నకిలీ వెబ్ సైట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని భక్తులకు పిలుపునిచ్చింది.

టీటీడీ కీలక సూచనలు

భక్తులు ఎవరైనా గూగుల్ లో సెర్చ్ చేసేటపుడు నకిలీ వెబ్ సైట్ లలో ఏదైనా గెస్ట్ హౌస్ పేరుమీద ఉంటే అవి నకిలీవని తెలుసుకోవాలి.

ఉదాహరణకు సప్తగిరి గెస్ట్ హౌస్, రాంబగీచ గెస్ట్,హౌస్ నందకం గెస్ట్ హౌస్, పద్మావతి నిలయం లాంటి పేర్లతో ఉండే వెబ్ సైట్లు ఏవి కూడా అధికారిక వెబ్ సైట్లు కాదు. ఇవన్నీ నకిలీ వెబ్ సైట్లు అని భక్తులు గమనించగలరు.

అదేవిధంగా ఎవరైనా వాట్సప్ కాల్ ద్వారా మీకు క్యూఆర్ కోడ్ పంపి పేమెంట్ చేయమంటే ఎట్టి పరిస్థితుల్లో చేయకూడదు. అలాంటి సందర్భంలో వెంటనే మీకు దగ్గరగా ఉండే పోలీస్ స్టేషన్లో కానీ, లేదా Dail 100 లేదా112 కానీ, TTD టోల్ ఫ్రీ నెంబర్ 18004254141 కు కాల్ చేసి మీ అనుమానాలను క్లియర్ చేసుకోవలెను.

# వచ్చే 24 గంటలు మరింత అప్రమత్తంగా ఉండాలి

ఉమ్మడి పది జిల్లాలకు ప్రత్యేక సీనియర్ అధికారులు

సెలవుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది వెంటనే విధుల్లో చేరాలి

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 14



భారీ వర్షాలు, సహాయక చర్యలపై కలెక్టర్లు, ఎస్పీలతో రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాలు, విపత్తుల నిర్వహణాశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీడియో కాన్ఫరెన్స్.. పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మహబూబాబాద్ కలెక్టరేట్ మొదటి అంతస్తులోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా (ఇంచార్జీ) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, పాల్గొన్నారు.

# గెలిచామని మీరు అనుకుంటున్నారుప్రజలు అనుకోవడం లేదు వైఎస్ అవినాశ్ రెడ్డి

ఓటర్లను పోలింగ్ బూత్ లలోకి పోనివ్వలేదన్న అవినాశ్ రెడ్డి

అసలైన ఓటర్లు ఓటు వేయలేదని వ్యాఖ్య

వైసీపీ కార్యకర్తలు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదన్న అవినాశ్ రెడ్డి

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 14




పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించింది. ఈ నేపథ్యంలో వైసీపీ కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి మాట్లాడుతూ తీవ్ర విమర్శలు గుప్పించారు. నిజమైన ఓటర్లను అసలు పోలింగ్ బూత్ లలోకి పోనివ్వలేదని ఆయన అన్నారు. దీన్ని ఎవరైనా ఎలక్షన్ అంటారా? అని మండిపడ్డారు. ఎన్నికలలో గెలిచామని మీరు అనుకుంటున్నారే కానీ... ప్రజలు అనుకోవడం లేదని చెప్పారు. ప్రజలు ఓటు వేస్తే కదా... మీరు గెలిచామని చెప్పుకోవడానికి అని అవినాశ్ అన్నారు. మీకు ఓటు వేసిన మీ దొంగ ఓటర్లు కూడా మీరు గెలిచారని అనుకోవడం లేదని ఎద్దేవా చేశారు. అసలైన ఓటర్లు ఓటు వేయలేదు కాబట్టి మీరు గెలిచారని వాళ్లు అసలే అనుకోరని చెప్పారు. ఈ ఎన్నికల ఫలితాలతో వైసీపీ కార్యకర్తలు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని అవినాశ్ అన్నారు. వీరికి ప్రజలు గుణపాఠం చెప్పే రోజు వస్తుందని చెప్పారు. అప్పుడు మనం వీళ్ల మాదిరి దొంగ ఓట్లతో కాకుండా... మనం ఎప్పుడూ చేసే విధంగా నిజమైన ఓటింగ్ తోనే వీళ్లకు గుణపాఠం చెబుదామని అన్నారు.

# పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో టీడీపీ విజయం.. 6,052 ఓట్ల మెజారిటీతో టీడీపీ అభ్యర్థి లతారెడ్డి గెలుపు. టీడీపీకి 6,735 ఓట్లు, వైసీపీ-683 ఓట్లు 30 ఏళ్ల తర్వాత టీడీపీ వశమైన పులివెందుల జడ్పీటీసీ

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 14




పులివెందుల జడ్పీటిసిగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి ద్వారా అధికారిక పత్రాన్ని అందుకున్న మారెడ్డి లతా రెడ్డి పులివెందుల జడ్పీటీసీగా గెలుపొందడం చాలా సంతోషాన్ని కలిగిస్తోంది. నా గెలుపులో పాలుపంచుకున్న టిడిపి, జనసేనా, బిజెపి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు. నాకు కొండంత ధైర్యంగా ఉండి నా గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన కూటమి నాయకులకు, కార్యకర్తలకు నా ప్రత్యేక ధన్యవాదాలు.

# పల్ల వెంకన్న నర్సరీలో స్వతంత్ర దినోత్సవ సందడి వేలాది మొక్కలతో అద్భుతమైన కూర్పు

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 14 తూర్పుగోదావరి జిల్లా కడియం పల్ల వెంకన్న నర్సరీలో త్రివర్ణ జెండా రెపరెపలాడింది. పంద్రాగస్టు వేడుకను దృష్టిలో పెట్టుకొని నర్సరీ యాజమాన్యం ప్రతి ఏటా మొక్కల కూర్పుతో స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు చెబుతుంది. ఆ ఆకృతిలో ఏదో ఒక సందేశాన్ని నింపుతుంది.. ఈ ఏడాది కూడా అద్భుతమైన కూర్పుతో 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను నర్సరీ యాజమాన్యం పల్ల సత్యనారాయణమూర్తి, వెంకటేష్, వినయ్ లు తెలిపారు. అమెరికా వంటి సంపన్న దేశాలు తీసుకున్న నిర్ణయంతో రూపాయి విలువ ఎక్కడ తగ్గకుండా మనమే స్వదేశీ




వస్తువులకు కొనుగోళ్ల కు ప్రాధాన్యత ఇవ్వాలని వారు సందేశాన్ని ఇచ్చారు. బోర్డర్ రకానికి చెందిన కొన్ని వేల మొక్కలతో మేడిన్ ఇండియా.ఇండిపెండెన్స్ వంటి అక్షర రూపాలు ఇవ్వడంతో పాటు మన జాతి గౌరవమైన ముచ్చటైన మూడు రంగుల జెండాను తీర్చిదిద్దారు. భారత పౌరుడు ఓ చేత్తో ఆ జెండాను ఎత్తుకొని మరో చేత్తో రూపాయికి మరమ్మత్తు చేయడానికి ఉపక్రమిస్తున్నట్లు చక్కని సందేశాన్ని ఆ నిడివిలో అమర్చారు.. నర్సరీ యాజమాన్యం స్ఫూర్తికి సృజనాత్మకతకు ఇది అద్దం పడుతుంది.

## ప్రజలకు అందుబాటులో నాణ్యమైన వైద్య సేవలు మంత్రి దుర్గేష్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 14**

నెహ్రూనగర్ లో రూ. 1.36 కోట్లతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్ గోడలు కట్టి పేర్లు పెట్టుకుంటే సరిపోతుందా అని వైకాపా ప్రభుత్వాన్ని నిలదీసిన మంత్రి దుర్గేష్ అన్ని రకాల అనుమతులతో త్వరలోనే నిడదవోలులో 100 పడకల ఆస్పత్రి, క్రీడామైదానం, చిన్న కాశిరేవు బ్రిడ్జి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని స్పష్టం చేసిన మంత్రి దుర్గేష్.

## జమ్మూకశ్మీర్కు రాష్ట్ర హెూదాసుప్రీం కీలక వ్యాఖ్యలు



**న్యూ ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 14**

జమ్మూకశ్మీర్కు రాష్ట్ర హెూదా కల్పించాలంటూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా రాష్ట్ర హెూదా కల్పించే ముందు స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఇటీవల పహల్గామ్ జరిగిన ఉగ్రదాడిని విస్మరించలేమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ వ్యాఖ్యానించారు.

## ప్రజావేదికలో రేపటి ఉదయం పంద్రాగష్టు వేడుకలు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 14**

భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆధ్వర్యంలో రేపటి ఉదయం 8.30 గంటలకు ప్రజావేదిక నందు నిర్వహిస్తున్నారు. టీడీపీ సీనియర్ నాయకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు హాజరై వేడుకలు విజయవంతం చేయండిల ఎమ్మెల్యే ఏమిలినేని సురేంద్ర బాబు కార్యాలయం ప్రజావేదిక

## 4 గంటల్లో చెక్కుల క్లియరెన్స్




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 14**

ముంబయి చెక్కుల క్లియరెన్స్ సమయాన్ని తగ్గిస్తూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) బ్యాంకులకు కొత్త ఆదేశాలు జారీ చేసింది. కొత్త నిబంధన ప్రకారం, అన్ని చెక్కుల క్లియరెన్స్ 4 గంటల్లోనే పూర్తయ్యేలా ఉండాలి. ఈ ఆదేశం అక్టోబర్ 4 నుంచి అమల్లోకి రానుంది. దీని ద్వారా వినియోగదారులకు వేగవంతమైన సౌకర్యం కల్పించడం, బ్యాంకింగ్ లావాదేవీలలో సమయపరిమితులను తగ్గించడమే లక్ష్యం అని RBI తెలిపింది.

## వైసీపీకి ఏపీ హైకోర్టు షాక్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 14**

పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఎన్నికల్లో రిపోలింగ్ నిర్వహించాలని వైసీపీ వేసిన పిటిషన్ కొట్టేసిన హైకోర్టు


## ఆపరేషన్ సిందూర్ విజయోత్సవంగా పంద్రాగస్టు




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 14**

యావత్ దేశం 79వ స్వాతంత్ర్య వేడుకలకు సిద్ధమైంది. ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవాన్ని న్యూ ఇండియా థీమ్తో ఆపరేషన్ సింధూర్ విజయోత్సవంగా నిర్వహించనున్నారు. దేశవ్యాప్తంగా 140కి పైగా ప్రదేశాల్లో సైనిక, పారామిలిటరీ దళాలు అద్భుత ప్రదర్శనలు ఇవ్వబోతున్నాయి. ఈ వేడుకలకు 5000 మంది అతిథులను ఆహ్వానించారు. ఇన్విటేషన్ కార్డులపై ఆపరేషన్ సింధూర్ లోగో,

## ముచ్చటైన మూడురంగులు స్వేచ్ఛా స్వాతంత్ర్య కాంతులు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 14**

79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రంగు రంగుల దీపాల అలంకరణలో దేదీప్యమానంగా వెలిగిపోతున్నఅమరావతిలోనిరాష్ట్ర సచివాలయం, అసెంబ్లీ భవనాలు.

## స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లు చేస్తుండగా విద్యార్థులకు కరెంట్ షాక్



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 14**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ముగ్గురు విద్యార్థులకు, అటెండర్కు కరెంట్ షాక్ స్వాతంత్ర దినోత్సవానికి ఏర్పాట్లు చేస్తుండగా ప్రమాదం.. నలుగురిని ఆసుపత్రికి తరలింపు

## రెండు తెలుగు రాష్టాలను వణికిస్తున్నవానలు! ఇప్పటికే నిండుకుండలా జలాశయాలు 7గేట్ల నుండి శ్రీశైలం 26గేట్ల నుండి నాగార్జున సాగర్నీళ్ళు వదిలిన అధికారులు

**రెండు తెలుగు రాష్ట్రాలను వణికిస్తున్న వానలు!**
**ఇప్పటికే నిండుకుండలా జలాశయాలు..**
**పొంగిపొర్లుతున్న వాగులు వంకలు!**



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 14**

కృష్ణానదిపై ఉన్న అన్ని ప్రాజెక్టులకు భారీగా వరద. గత మూడు రోజులు కురుస్తున్న వర్షాలకు జూరాల ప్రాజెక్టు పది గేట్లు, శ్రీశైలం ఏడు గేట్లు, నాగార్జున సాగర్ 26 గేట్లు ఎత్తి దిగువకు విడుదల. విజయవాడ ప్రకాశం బ్యారేజీ గేట్లు ఎత్తి సముద్రంలో కి వదిలారు అధికారులు కృష్ణ నది పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని హెచ్చరించిన అధికారులు. ఎప్పటికప్పుడు టోల్ ఫ్రీ నంబర్స్ అందుబాటులో ఉంచారు.

## నవంబర్ నెల దర్శన కోటా విడుదల వివరాలు

**తిరుమల నివాస్ న్యూస్ ఆగస్టు 14**

నవంబర్ నెలకు సంబంధించి టీటీడీ విడుదల చేయు వివిధ దర్శనాల, గదుల కోటా వివరాలు ఈ విధంగా ఉన్నాయి. తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన నవంబర్ నెల కోటాను ఆగస్టు 18న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం ఆగస్టు 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టికెట్లు పొందిన వారు ఆగస్టు 20 నుండి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి లక్కీడిప్‌లో టికెట్లు మంజూరవుతాయి.

21న ఆర్జిత సేవా టికెట్ల విడుదల

కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ టికెట్లను ఆగస్టు 21న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్ లైన్ లో విడుదల చేయనుంది.

21న వర్చువల్ సేవల కోటా విడుదల

వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను ఆగస్టు 21న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

23న అంగప్రదక్షిణం టోకెన్లు

అంగప్రదక్షిణం టోకెన్ల కోటాను ఆగస్టు 23న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

శ్రీవాణి టికెట్ల ఆన్ లైన్ కోటా

శ్రీవాణి ట్రస్టు టికెట్ల ఆన్ లైన్ కోటాను ఆగస్టు 23వ తేదీ ఉదయం 11 గంటలకు టీటీడీ విడుదల చేయనుంది.

వృద్ధులు, దివ్యాంగుల దర్శన కోట



వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను ఆగస్టు 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

25న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదల

ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను ఆగస్టు 25న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

తిరుమల, తిరుపతిలలో గదుల కోటా విడుదల

తిరుమల, తిరుపతిలలో గదుల కోటాను ఆగస్టు 25న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.

https://ttdevasthanams.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని కోరడమైనది.

## ప్చ్.. కోదండరాం - మళ్లీ ఎం ఎల్ సి రద్దు !

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 14**

కోదండరాంతో పాటు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నామినేట్ అయిన సియాసత్ పత్రిక ఎడిటర్ అమీర్ అలీ ఖాన్‌కు సుప్రీంకోర్టు షాక్ ఇచ్చింది. వారి అభ్యర్థిత్వాలను రద్దు చేసింది. తాజాగా కేబినెట్ సిఫారసులు చేయాలని.. అవి కూడా తమ తుది తీర్పునకు లోబడి ఉంటాయని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.

ఈ ఎమ్మెల్సీ ఎన్నికల కోటా వివాదం ఇప్పటిది కాదు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పటిది. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు గవర్నర్ కోటాలో రెండు ఎమ్మెల్సీలు ఖాళీ అయ్యాయి. వాటిని కాస్త ఆలస్యంగా భర్తీ చేశారు కేసీఆర్. కేబినెట్ లో నిర్ణయం తీసుకుని దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణల పేర్లను గవర్నర్ కు పంపారు. గవర్నర్ కొంత కాలం అట్టి పెట్టుకుని వారు రాజకీయ వ్యక్తులని చెప్పి తిరస్కరించారు. వెంటనే కేసీఆర్ వారి పేర్లనే సిఫారసు చేసి ఉంటే గవర్నర్ కు మరో దారి ఉండేది కాదు.కానీ కేసీఆర్ అలా చేయలేదు. ఈ లోపు ఎన్నికలు వచ్చాయి.

కాంగ్రెస్ గెలిచింది. ఖాళీగా ఉన్న రెండు సీట్లకు కోదండరాం, అమీర్ అలీఖాన్ పేర్లను సిఫారసు చేసింది. కానీ శ్రవణ్, సత్యనారాయణ హైకోర్టుకు వెళ్లారు. హైకోర్టు వారిద్దరి పేర్లను సిఫారసు చేయడాన్నిక్యాన్సిల్ చేసింది. అయితే



శ్రవణ్, సత్యనారాయణల పేర్లే సిఫారసు చేయాలని ఆదేశించలేదు. కేబినెట్ మరోసారి కోదండరాం, అమీర్ అలీ ఖాన్ పేర్లనే సిఫారసు చేసింది. దీంతో సుప్రీంకోర్టుకు వెళ్లారు. సుప్రీంకోర్టు.. వారిద్దరి ప్రమాణ స్వీకారానికి అంగీకారం తెలిపింది. కానీ నిర్ణయం తుది తీర్పు మేరకే చెల్లుతుందని తెలిపింది. ఆ తర్వాత అమీర్ అలీ ఖాన్, కోదండరాం ప్రమాణ స్వీకారం చేశారు.

అయితే ఇప్పుడు సుప్రీంకోర్టు మళ్లీ వారు ఎమ్మెల్సీ పదవులను రద్దు చేసింది. తాజా సిఫారసులు కూడా తుది తీర్పునకు లోబడి ఉంటాయని చెప్పి సెప్టెంబర్ కు వాయిదా వేసింది. ఇప్పుడు కోదండరాం, అలీ ఖాన్ మాజీలయ్యారు.

## రిజర్వేషన్ లేకపోయినా దళితుడికి కురుగొండ సహకార సంఘం అధ్యక్ష పదవి !

### దళిత వర్గాల్లో హర్షం

**ఓజిలి నివాస్ న్యూస్ఆగస్టు 14**

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం ఓజిలి మండలం లోని కురుగొండ సహకార సంఘం అధ్యక్ష పదవికి, రిజర్వేషన్ లేకపోయినా, దళిత వర్గానికి చెందిన ధారా అంకయ్య నియమితులయ్యారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే తీసుకున్న ఈ నిర్ణయం దళిత వర్గాల్లో ఆనందాన్ని నింపింది. సమాన హక్కులు, సామాజిక న్యాయం కోసం ఇది ప్రేరణాత్మక ఘట్టమని స్థానికులు అభిప్రాయపడ్డారు..ఆమేరకు చైర్మన్ గా దారా అంకయ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు..కురుగొండ సొసైటీ కార్యాలయంలో ఘనంగా జరిగిన,ప్రమాణస్వీకారోత్సవంలో చైర్మన్ గా దారా అంకయ్య, డైరెక్టర్లు గా అలిమెలి మల్లికార్జున్ రెడ్డి, కొండూరు రవీంద్ర రాజు లు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు



వారికి శాలవాలు కప్పి,పూలమాలలు వేసి,ఘనంగా సన్మానించి,శుభాకాంక్షలు తెలియజేశారు,అనంతరం సొసైటీ చైర్మన్ దారా అంకయ్య మాట్లాడుతూ సొసైటీ పరిధిలోని రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. తనను సొసైటీ చైర్మన్ గా నియమించిన ఎమ్మెల్యే డాక్టర్ నెల

## రవీంద్రభారతిలో జరిగిన 74వ అభినయ నాటకోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నబొల్లారం బిజెపి పట్టణ అధ్యక్షుడు ఆనంద్ కృష్ణారెడ్డి కి అభినయ ట్రస్టు పురస్కారం

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 14**

హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరిగిన అభినయ థియేటర్ ట్రస్ట్ 74 వ వార్షికోత్సవానికి బొల్లారం పట్టణ బిజెపి అధ్యక్షుడు, ప్రముఖ సంఘ సేవకుడు ఆనంద్ కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నాటకోత్సవా లతో పాటు అతిరథ మహారథులచే ఉపన్యాస కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఆనంద కృష్ణారెడ్డి మాట్లాడుతూ అభినయ శ్రీనివాస్ ఏర్పాటుచేసిన ఇంతటి చక్కటి కార్యక్రమానికి నన్ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించినందుకు ముందుగా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ సమాజంలో కళారంగాన్ని, నాట్య రంగాన్ని కనుమరుగవుతున్న వేళ మీరు దాన్ని భుజాన వేసుకొని ఇంత గొప్ప కార్యక్రమాన్ని చేయడం ఈ కార్యక్రమానికి నేను విచ్చేయడం చాలా సంతోషంగా ఉందని తెలియజేయడం జరిగింది. అలాగే వివిధ రంగాలలో నిష్ణాతులైన వారికి నా చేతుల మీదుగా బహుమతులు మరియు పురస్కారాలు అందజేయడం జరిగింది. అభినయ శ్రీనివాస్ మాట్లాడుతూ



ఆనంద్ కృష్ణారెడ్డి యొక్క సేవలు నేను కరోనా సమయంలో చూసి వారు చేస్తున్నటువంటి గొప్ప కార్యక్రమానికి మా వంతుగా సన్మానించి సత్కరించాలని అభినయ ట్రస్ట్ పురస్కారంతోపాటు ఆహ్వానించడం జరిగిందని వారు కొనియాడారు.

## మాకు రోడ్డు సౌకర్యం కల్పించరూ..

నర్సీపట్నం, నర్సీపట్నం టౌన్ (అనకాపల్లి) : 'చంద్రన్నా.. పవనన్నా.. మా రోడ్డు సమస్యలను పట్టించుకోరూ' అంటూ అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం దొంకాడ గ్రామానికి చెందిన ఆదివాసీలు గురువారం వినూత్నంగా నిరసన తెలిపారు. నర్సీపట్నంలోని ఆర్‌డిఓ కార్యాలయం నుంచి అబీద్ సెంటర్ మీదుగా పంచాయతీరాజ్ శాఖ కార్యాలయం వరకూ డోలీయాత్ర చేపట్టారు. స్వాతంత్ర్యం సిద్ధించి 79 సంవత్సరాలు కావొస్తున్నా నేటికీ గిరిజన గ్రామాలను పట్టించుకున్న నాథుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారినుద్దేశించి ఆదివాసీ గిరిజన సంఘం ఐదో షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా గౌరవాధ్యక్షులు కె.గోవిందరావు మాట్లాడుతూ.. డోలీ మోతలు లేని గ్రామాలే లక్ష్యమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరు నెలల క్రితం చెప్పిన మాటలు ఆచరణ రూపం దాల్చలేదన్నారు.

# భారీ వరద ఉద్ధృతి బస్సుకు తృటిలో తప్పిన ప్రమాదం



మహబూబ్నగర్ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 14 మహబూబ్‌నగర్ జిల్లాలో గత రాత్రి భారీ వర్షం భూత్పూర్ మండల పరిధిలో పారుతున్న చెరువులు, పొంగుతున్న వాగులు అంబటిపల్లి వాగుకు వరద ఉధృతి దివిటిపల్లి ఐటీ కారిడార్ వెళ్లే మార్గంలో తెగిన రహదారి కాలువలోకి దూసుకెళ్లిన సిబ్బందిని తరలించే బస్సు.. తప్పిన ప్రమాదం

# దేశంలో ఆదాయ అసమానతలు తగ్గుతున్నాయిరాష్ట్రపతి



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 14

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతిని ఉద్దేశించి మాట్లాడారు. దేశంలో ఆదాయ అసమానతలు తగ్గుతున్నాయన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో 6.5% జీడీపీ వృద్ధి రేటుతో.. భారత్ ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా నిలిచిందన్నారు. దేశంలో ద్రవ్యోల్బణం అదుపులో ఉందని.. ఎగుమతులు పెరుగుతున్నాయని రాష్ట్రపతి పేర్కొన్నారు.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే



కావలినివాస్ న్యూస్ ప్రతినిధి నెల్లూరు జిల్లా కావలి పట్టణానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి – శ్రీదేవి చౌదరి దంపతుల కుమార్తె అఖిల రాజ్ నిశ్చితార్థ వేడుక కార్యక్రమం కావలి పట్టణంలోని గాయత్రీ నగర్ ఎస్ఎంకే కళ్యాణ మండపంలో గురువారం జరిగింది.. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గారు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.. మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి గారు, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి గారు, బీద మస్తాన్ రావు గారు, పలువురు ఎమ్మెల్యే లు, అధికారులు పాల్గొన్నారు.. కావలి పట్టణం ఏఏ స్ట్రీట్ కు చెందిన బిల్లా నరసింహారావు – బాల కోటమ్మ దంపతుల కుమారుడు నవీన్ వివాహం టిటిడి కళ్యాణ మండపంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గారు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.. దగదర్తి మండలం కట్టుబడిపాలెంకు చెందిన నర్సింగు శ్రీనివాసులు – లక్ష్మీ దంపతుల కుమార్తె దీప్తి వివాహం నెల్లూరులో జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గారు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, దగదర్తి మండల టీడీపీ అధ్యక్షులు అల్లం హనుమంతరావు, జలదంకి శ్రీహరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు..

# పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికల్లో గెలుపు ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలనా దక్షతకు నిదర్శనం పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్.



పెదకూరపాడు నివాస్ న్యూస్ ప్రతినిధి ఆగష్టు 14. పెదకూరపాడు నియోజకవర్గ టిడిపి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైపే ప్రజలు ఉన్నారని జగన్ తెలుసుకోవాలని అన్నారు. రౌడీయిజం చేసి,అరాచకాన్ని సృష్టించి ఎన్నికల్లో గెలవాలని చూస్తే ప్రజలు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పారని తెలిపారు. 30 ఏళ్ల తర్వాత పులివెందుల ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటుహక్కును వినియోగించుకుని వైసీపీని నామరూపాలు లేకుండా చేస్తామనే సంకేతాన్నిచ్చారు. రానున్న రోజుల్లో పులివెందుల వైసిపి ఎమ్మెల్యే స్థానం కూడా టిడిపి పార్టీ కైవసం అవుతుందని ఆయన తెలిపారు. పులివెందుల జెడ్పీటీసీ గెలుపు కూటమి ప్రభుత్వ పాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు ఇచ్చారని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గుర్తు చేశారు.

# "వరంగల్ డీఈఓపై ఆగ్రహం – దిష్టిబొమ్మ దహనం"



హనుమకొండ ప్రతినిధి నివాస్ న్యూస్ ఆగస్టు 14:

వరంగల్ జిల్లా విద్యాధికారి (డీఈఓ) జ్ఞానేశ్వర్ ఎస్టీ వర్గానికి చెందిన ఒక గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిని ఎంఈఓల సమావేశంలో దూషించారని ఆరోపిస్తూ తెలంగాణ స్టూడెంట్స్ ఫెడరేషన్ (టీఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు కన్నం సునీల్ తీవ్రంగా స్పందించారు.

గురువారం హనుమకొండలోని వరంగల్ కలెక్టర్ కార్యాలయం ఎదుట డీఈఓ జ్ఞానేశ్వర్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. డీఈఓపై సమగ్ర విచారణ జరిపి, ఎస్సీ/ఎస్టీ వేధింపుల కేసు నమోదు చేసి, వెంటనే పదవి నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఆరోపణలు

డీఈఓ జ్ఞానేశ్వర్ అధికార దుర్వినియోగం చేసి, తన అధికారిక కార్యాలయం బదులుగా ఇంటినే ఆఫీసుగా మార్చుకుని పని చేస్తున్నారని ఆరోపించారు.

ఉపాధ్యాయుల ఫైళ్ల పరిష్కారంలో అవినీతికి పాల్పడుతున్నారని విమర్శించారు.

డిగ్రీ, బీకాం చదివి డీఎస్సీ పరీక్షలు రాయకుండా కారుణ్య నియామకంలో ఉద్యోగం పొందారని, విద్యా పరిపాలనలో అనర్హుడని ఆరోపించారు.

ఎంఈఓ సుజన్ తేజ్ సహా పలు అధికారులను దుర్భాషలాడినట్లు ఆరోపించారు.

హెచ్చరిక

డీఈఓపై వెంటనే చర్యలు తీసుకోకపోతే, పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి డీఈఓ కార్యాలయం, కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని సునీల్ హెచ్చరించారు.

కార్యక్రమంలో పాల్గొన్నవారు

వరంగల్ జిల్లా అధ్యక్షులు రామంచ శ్రీను, నగర అధ్యక్షుడు నాగారం మణి తేజ, బన్నీ, రోహిత్, అనిల్, రాకేష్, శ్రీశాంత్, మణికంఠ, సందీప్, వంశీ, భరత్, జగపతి తదితరులు పాల్గొన్నారు.

# డొంక రోడ్లకు సర్వే చేయించండి.



భట్టిప్రోలు నివాస్ న్యూస్ ప్రతినిధి మండలంలోని కృష్ణా నది పరివాహక లంక గ్రామాల్లో ఆక్రమణలకు గురైన డొంక రోడ్లకు తక్షణమే సర్వే నిర్వహించి ఆక్రమణలు తొలగించాలని పెదపులివర్రు గ్రామానికి చెందిన రైతు కొమ్మినేని శ్రీమన్నారాయణ అధికారులకు విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ లంక గ్రామాల్లో పంట భూములకు అనుసంధానంగా ఉన్న డొంక రోడ్లను సుమారు 20 సంవత్సరాల క్రితం అప్పటి శాసనసభ్యులు దేవినేని మల్లికార్జున రావు డొంక రోడ్లకు సర్వే నిర్వహించి హద్దు రాళ్ళను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గత కొంత కాలంగా డొంక రోడ్లు ఆక్రమణకు గురికావడంతో రైతులు పంట భూములకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయమై పలుమార్లు రెవెన్యూ అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేకపోయిందని ఆయన చెప్పారు. ఈనెల 11వ తేదీన భట్టిప్రోలు మండల తహసిల్దార్ కు సదరు విషయమై వినతిపత్రాన్ని అందించినట్లు శ్రీమన్నారాయణ తెలిపారు. తక్షణం ఆక్రమణలకు గురైన డొంక రోడ్లకు సర్వే నిర్వహించి ఆక్రమణలను తొలగించాలని లేకుంటే తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమాలను చేపడతామని శ్రీమన్నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వేమూరి నియోజకవర్గ కార్యదర్శి బండారు శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ అధ్యక్షుడు విష్ణుమొలకల. శ్రీనివాసరావు పాల్గొన్నారు.


# లంక గ్రామాలకు పొంచి ఉన్న వరద-రైతులు అప్రమత్తంగా ఉండాలి - ఏవో బ్రహ్మారెడ్డి.



భట్టిప్రోలు నివాస్ న్యూస్ ప్రతినిధి : కృష్ణా నది పరివాహక లంక గ్రామాలకు వరద ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో రైతుల అప్రమత్తంగా ఉండాలని భట్టిప్రోలు మండల వ్యవసాయ అధికారి బి.బ్రహ్మారెడ్డి గురువారం విజయవాడ ప్రకాశం బ్యారేజ్ నుండి 5 లక్షల క్యూసెక్కులకు పైగా వరద నీరు విడుదల అయిన సందర్భంగా, ఆసమాచారం నేపథ్యంలో వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. మండల పరిధిలోని పెదపులివర్రు–చింత మోటు గ్రామాల మధ్య ఉన్న చినరేవు చప్టాను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఓ మాట్లాడుతూ వరద నీరు బాగా రావటం వల్ల రెండు గ్రామాల మధ్య చప్ట పై రాకపోకలు నిలిచి పోయాయన్నారు. ప్రస్తుతానికి పంటలు ఏమీ ప్రభావితం కాలేదన్నారు

# ములుగు జిల్లా..! పేద విద్యార్థుల భవిష్యత్తుతో లాటరీ ఆటలు..?

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రవేశాలపై అనుమానాల మేఘం..! పారదర్శకత కోసం ప్రజల గళం..!










ములుగు జిల్లా ప్రతినిధి నివాస్ న్యూస్ ఆగస్టు 14:

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో దళిత అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఒకటవ తరగతి ప్రవేశ లాటరీ పద్ధతి ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలు, మేధావులు ం అందరూ ఒకే స్వరం: "ప్రక్రియలో పారదర్శకత ఎక్కడ..?"

తల్లిదండ్రుల నిప్పు ప్రశ్నలు:

అర్హులైన విద్యార్థుల పేర్లు తల్లిదండ్రుల సమక్షంలో ఒక్కొక్కటిగా రాసి బాక్సులో వేశారా?

పత్రాలపై సంతకాలు తీసుకున్న తర్వాతే చీటీలు వేశారా?

బాక్స్‌లో వేసిన ప్రతి పేరును అందరికీ చూపించారా?

చీట్లు వేసే ముందు మరియు లాటరీ తీయడం మొత్తం వీడియో రికార్డు చేసారా?

మీడియాకు ఆహ్వానం ఇచ్చారా? ఎన్ని మీడియా ప్రతినిధులు హాజరయ్యారు?

ఎంపికైన జాబితా ఏ పత్రికల్లో ప్రచురించబడింది? కటింగులు ఎక్కడ?

లాటరీలో తీయబడిన పేరు తల్లిదండ్రులకు చూపించారా?

ఏమైనా మాయజాలం జరిగిందా?

పెరుగుతున్న అనుమానాలు:

స్పష్టమైన సమాధానాలు లేకపోవడం, వీడియో ఆధారాలు బహిర్గతం చేయకపోవడం, లాటరీ ప్రక్రియలో జాప్యం ం ఇవన్నీ తల్లిదండ్రుల్లో అనుమానాలను మరింత పెంచుతున్నాయి. ముఖ్యంగా, ఈ వ్యవహారంలో ఏమైనా ప్రజాప్రతినిధుల హస్తం ఉందా? అన్న ప్రశ్న ఇప్పుడు బలంగా వినిపిస్తోంది.

తల్లిదండ్రుల డిమాండ్:

"ప్రక్రియ నిజాయితీగా జరిగితే మళ్లీ లాటరీ నిర్వహించండి. తల్లిదండ్రులు, ప్రజాసంఘాలు, మీడియా సమక్షంలో లైవ్ రికార్డుతో పారదర్శకంగా చేయండి" అని వారు స్పష్టం చేస్తున్నారు.

అసలు ఉద్దేశం తప్పుదారి పట్టిందా?

లాటరీ పద్ధతి ఉద్దేశం ం పేద, అర్హులైన పిల్లలకు నాణ్యమైన విద్యా అవకాశం ం అయినా, ఇది ఇప్పుడు అధికార దుర్వినియోగం ముసుగులో రాజకీయ లేదా వ్యక్తిగత ప్రయోజనాల బలి అయిందనే అనుమానం తల్లిదండ్రుల్లో పెరుగుతోంది.

"పేద పిల్లల కలలు ఎవరి స్వార్థానికి బలి కావొద్దు" అని మేధావులు, విద్యార్థి సంఘాలు హెచ్చరిస్తున్నారు.

పారదర్శకత – సమగ్రత – న్యాయం ం ఇవే పరిష్కారమని వారు గట్టిగా చెబుతున్నారు.

# "వార్తలపై బిగుతులు – రాజన్న సిరిసిల్లలో కలకలం" చుంచు కుమార్



హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ ఆగస్టు 14:

రాజన్న సిరిసిల్ల జిల్లా – ఆగస్టు 14:

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రముఖ దినపత్రిక ఈనాడు విలేకరులను ప్రభుత్వ అధికారిక సమాచార గుంపుల (వాట్సాప్ గ్రూపులు) నుండి తొలగించారన్న ఆరోపణలతో మీడియా వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

"రైతులకు ఎరువు అందడం లేదన్న వార్త రాసినందుకు ఇలా బహిష్కరించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం" అని అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చుంచు కుమార్ తీవ్రంగా విమర్శించారు. అలాగే, ఒక విలేకరిపై బి ఎన్ ఎస్ ఎస్ విభాగం 163 కింద నెలరోజుల ఆదేశం జారీ చేశారన్న ఆరోపణలూ వినిపిస్తున్నాయి. ఇది వాక్స్వాతంత్ర్యంపై అనవసరమైన ఒత్తిడిగా పరిగణించబడుతోంది.

ముఖ్య ప్రశ్నలు

1. ప్రభుత్వ అధికారిక సమాచార గుంపుల నుండి కంటెంట్ నచ్చలేదన్న కారణంతో విలేకరులను తొలగించడం పరిపాలనా పరంగా సముచితం కాదా?

2. బి ఎన్ ఎస్ ఎస్ 163 కింద ఆదేశం జారీ అయితే – ఆ ఆదేశంలో స్పష్టంగా ఏ ముప్పు, ఏ కారణాలు పేర్కొన్నారు?

3. ఆంక్షలు విధించే ముందు లేదా తరువాత ప్రతివాదం వినిపించే అవకాశం ఇచ్చారా?

4. ఆదేశ పత్రాన్ని ప్రజా సమక్షంలో ఉంచారా?

బి ఎన్ ఎస్ ఎస్ విభాగం 163 – చట్టపరమైన భావం

ఈ నిబంధన (పాత క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ – 144కు సమానం) ప్రజా శాంతి, ఆరోగ్యం, భద్రతకు ముప్పు ఉన్నప్పుడు మాత్రమే జిల్లా లేదా ఉపవిభాగ మేజిస్ట్రేట్ అత్యవసర ఆదేశాలు జారీ చేయడానికి అనుమతిస్తుంది.

ఆదేశం గరిష్ఠ కాలం: 2 నెలలు

రాష్ట్ర ప్రభుత్వం పొడిగించగల గరిష్ఠ కాలం: 6 నెలలు

కారణాలు: వ్రాతపూర్వకంగా, స్పష్టంగా ఉండాలి

ప్రతివాదం అవకాశం: ఆదేశం అనంతరం తప్పనిసరిగా ఇవ్వాలి

ఈ విభాగం ఉద్దేశం ప్రజా శాంతి పరిరక్షణ మాత్రమే వార్తల ఎంపిక, సంపాదక స్వేచ్ఛను అణచివేయడం కాదు.

వాక్స్వాతంత్ర్యం – రాజ్యాంగం చెప్పేది

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(a) పౌరులకు వాక్స్వాతంత్ర్య హక్కు కల్పిస్తుంది. ఈ హక్కుకు పరిమితులు లిఆర్టికల్ 19(2)లిలో మాత్రమే సూచించబడ్డాయి (ప్రజా శాంతి, మర్యాద, అపకీర్తి మొదలైన కారణాలు). కార్యనిర్వాహక నిర్ణయాలు స్పష్టమైన ఆధారాలు లేకుండా ఈ హక్కులను హరిస్తే, కోర్టులు తరచూ జోక్యం చేసుకున్న ఉదాహరణలు ఉన్నాయి.

ముందుకు మార్గం – సూచనలు

ఆదేశ పత్రం పొందడం: ప్రభావిత విలేకరులు లిఖిత పూర్వకంగా ఆదేశ ప్రతిని కోరుకోవాలి.

చట్టపరమైన సవాలు: కారణాలు బలహీనంగా ఉన్నట్లయితే హైకోర్టులో సవాలు చేయవచ్చు.

ప్రభుత్వ – మీడియా సమన్వయం: అధికారిక సమాచార గుంపుల యాక్సెస్ విధానాన్ని పారదర్శకంగా ప్రకటించాలి.

వార్తల్లో తప్పులు ఉంటే: శాసన ప్రక్రియ, ప్రెస్ కౌన్సిల్ మార్గంలో వివరణ కోరాలిబీ నిర్బంధం లేదా బహిష్కరణ చివరి దశ మాత్రమే కావాలి.

ఎడిటర్ గమనిక

ఈ కథనం విలేకరుల సంఘం, స్థానిక జర్నలిస్టులు చేసిన ఆరోపణలు, చట్టపరమైన వివరాలు, ప్రజాస్వామ్య ప్రమాణాల ఆధారంగా సేకరించిన విశ్లేషణ. జిల్లా పరిపాలన నుంచి స్పందన లభించిన వెంటనే ఆ వివరాలు కూడా యథాతథంగా ప్రచురించబడతాయి.

# బి ఆర్ ఆక్స్ఫర్డ్ స్కూల్ లో ముందస్తుగా "శ్రీకృష్ణ జన్మాష్టమి" వేడుకలు...






కందుకూరు నివాస్ న్యూస్ ప్రతినిధి ఆగస్టు 14:- కందుకూరు పట్టణంలోని స్థానిక పామూరు రోడ్డు నందు బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ లో గురువారం ముందస్తుగా " శ్రీకృష్ణ జన్మాష్టమి" వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాల బాలికలు శ్రీకృష్ణుడు, గోపికల చక్కటి వేషధారణలతో అలరించారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ.. శ్రీకృష్ణ పరమాత్మ లీలలన్నీ లోక కళ్యాణం కోసమని, దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసమని తెలిపారు. విద్యాసంస్థల డైరెక్టర్ జి.బాల భాస్కర రావు మాట్లాడుతూ..

ప్రపంచానికి గీతను బోధించిన శ్రీకృష్ణుడు సర్వజనులకు మార్గదర్శకుడయ్యాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు,డైరెక్టర్ బి.నరేంద్రబాబు,పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్, తదితర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.